సమాజికం.. ప్రజల పక్షం...
www.tmedia.net.in
10 ANNIVERSARY Celebration

మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 57
పేజీలు : 4

సోమవారం
15.09.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## బైక్ పై ఎస్పీ శబరిష్.. వెనుక మంత్రి సీతక్క

### -మేడారం జాతర రహదారులను పరిశీలన

**టీ మీడియా, సెప్టెంబర్ 14,ములుగు :** జిల్లా మేడారం మహా జాతర ఏర్పాట్లను పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ములుగు ఎస్పీ శబరిష్ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క గారు మేడారం పరిసర ప్రాంతాల్లో బైక్ పై పర్యటించి రహదారుల పరిస్థితిని పరిశీలించారు. జాతర సమయంలో లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ట్రాఫిక్ జామ్‌లు లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించేందుకు సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించాల్సిన ప్రత్యేక మార్గాలపై పోలీసు అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. అయితే హోదాను పక్కనపెట్టి మంత్రి సీతక్క ఎస్పీ బైక్ ప్రయాణించి మహా జాతర ఏర్పాట్లను పరిశీలించడంతో స్థానికులు జై సీతక్క అంటూ నినాదాలు చేశారు.



# ప్రధానులు, సీఎంలను అందించిన పార్టీలు




- దేశ, బిహార్ రాజకీయాల్లో కీలక పాత్ర
- నేడు కనుమరుగు

**టి మీడియా, సెప్టెంబర్ 14, ఢిల్లీ బ్యూరో :**

దేశానికి ప్రధానులను, బిహార్?కు ముఖ్యమంత్రులను అందించిన పలు రాజకీయ పార్టీలు కాలక్రమంలో కనుమరుగయ్యాయి. వాటి నుంచి పుట్టిన పార్టీలు ప్రస్తుతం దేశ, బిహార్ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇంకొన్ని పార్టీలు ఎన్నికలప్పుడు అంతమాత్రంగా ఓట్లను దక్కించుకుని నెట్టుకొస్తున్నాయి. ఈ క్రమంలో ఒకప్పుడు ఒక వెలుగు వెలిగి, పూర్తిగా ప్రాభవాన్ని కోల్పోయిన పార్టీలేవో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

### ఆ పార్టీలు ఇప్పుడు లేవు

మొరార్జీ దేశాయ్, దేవేగౌడ, ఇందర్ కుమార్ గుజ్రాల్, చౌదరి చరణ్ సింగ్, వీపీ సింగ్, చంద్రశేఖర్ వంటి ప్రధానులను, కర్పూరి ఠాకూర్ వంటి పలువురు సీఎంలను అందించిన పార్టీలు ఇప్పుడు అంతగా ప్రాచుర్యం లేవు. కొన్ని పార్టీలు ప్రాభవాన్ని కోల్పోయాయి. ఇంకొన్ని వేరే పార్టీలో విలీనం అయిపోయాయి. ఒకప్పుడు పవర్ ఫుల్?గా ఉన్న పార్టీలు ఇప్పుడు శక్తిహీనంగా తయారయ్యాయి. ఆ పార్టీల చీలిక వల్ల ఏర్పడిన చిన్న పార్టీలు ప్రస్తుతం దేశ, బిహార్ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. జనతా పార్టీ, జనతాదళ్, సంయుక్త సోషలిస్ట్ పార్టీ, లోక్ దళ్ వంటి పార్టీలు ఇప్పుడు దేశ, రాష్ట్ర రాజకీయాల్లో కనుమరుగయ్యాయి.

### కాంగ్రెస్‌ను గద్దె దించిన పార్టీలు

ఎన్నికల జరిగేటప్పుడు ఈ పార్టీల పేరు వినిపించినప్పటికీ, ఆ తర్వాత వాటి కార్యకలాపాలు ముగిసిపోతాయి. కేంద్రంలో కాంగ్రెస్ అధికారాన్ని కోల్పోదని ఒకప్పుడూ భావించేవారు. కానీ అలాంటి దిగ్గజ పార్టీని అధికారాన్ని కూలదోయడంలో జనతా పార్టీ, జనతాదళ్, సంయుక్త సోషలిస్ట్ పార్టీ, లోక్ దళ్ కీలక పాత్ర పోషించాయి. ఇప్పుడు ఆ పార్టీలు ప్రాభవాన్ని కోల్పోయాయి.

### వ్యతిరేక సిద్ధాంతాల కలయిక వల్లే

జనతా పార్టీ, జనతాదళ్ వేర్వేరు సిద్ధాంతాలు కలిగిన నాయకుల ఐక్యతతో ఏర్పడ్డాయని రాజకీయ నిపుణులు సునీల్ పాండే తెలిపారు. సాధారణ సిద్ధాంతం లేకపోవడం, అధికార కాంక్ష కూడా అలాంటి పార్టీలను కనుమరుగయ్యేటట్లు చేశాయన్నారు. ఆ పార్టీల విచ్ఛిన్నం కారణంగా



ఏర్పడిన కొత్త పార్టీలు ఇప్పుడు బంధుప్రీతికే పరిమితమయ్యాయని అభిప్రాయపడ్డారు. అందుకు నీతీశ్ కుమార్?కు చెందిన జేడీయూను మినహాయింపుగా పేర్కొనవచ్చని అన్నారు. కానీ జేడీయూలో రెండో శ్రేణి నాయకుడిని అభివృద్ధి చేయలేకపోయారన్నారు.

### 'భవిష్యత్తు వ్యూహం లేకపోవడమే'

జనతా పార్టీ, జనతా దళ్ సహా అనేక పార్టీలు అనామకంగా మారడానికి ప్రధాన కారణం వాటికి భవిష్యత్తు వ్యూహం లేకపోవడమేనని జేడీయూ నేత, నీతీశ్ కుమార్ సన్నిహితుడు వశిష్ట నారాయణ్ సింగ్ తెలిపారు. "జనతా పార్టీ, జనతా దళ్‌లకు సిద్ధాంతం లేదు. వారు భవిష్యత్తు కోసం ఎటువంటి వ్యూహాన్ని రూపొందించలేకపోయారు. క్షేత్రస్థాయిలో ఏ సంస్థను స్థాపించలేకపోయారు. ఈ పార్టీల విస్మరణకు వ్యక్తిగత ఆధిపత్యం కూడా ఒక ప్రధాన కారణంగా మారింది. పెద్ద పార్టీల్లో చాలా మంది నాయకుల భావజాలం బలహీనపడింది. రామ్ మనోహర్ లోహియా, జేపీ నారాయణ్?ల భావజాలం ఇప్పటికీ పురోగమిస్తోంది. నీతీశ్ కుమార్ దానిని ముందుకు తీసుకెళ్తున్నారు." అని వశిష్ట నారాయణ్ సింగ్ అభిప్రాయపడ్డారు.

### రూపాన్ని మార్చుకున్నాయి'

జనతా పార్టీ వివిధ భావజాలాలు కలిగిన పార్టీల కలయికతో ఏర్పడిందని ఆర్జేడీ సీనియర్ నాయకుడు ఉదయ్ నారాయణ్ చౌదరి అభిప్రాయపడ్డారు. జన్ సంఘ్, సోషలిస్ట్ పార్టీలు పూర్తిగా అంతం కాలేదని, వాటి రూపం మారిపోయిందన్నారు. జేపీ నారాయణ్, రామ్ మనోహర్ లోహియా, కర్పూరి ఠాకూర్ వంటి నాయకులు ఏర్పాటు చేసిన పార్టీలు నేడు రాష్ట్రంలో, కేంద్రంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.



### ఉవ్వెత్తున్న ఎగసిన జనతా పార్టీ

జనతా పార్టీ 1977 జనవరి 23న ఏర్పడింది. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఆర్గనైజేషన్, భారతీయ జనసంఘ్, భారతీయ లోక్ తాంత్రిక్ సోషలిస్ట్ పార్టీ సహా మరికొన్ని పార్టీల కలయికతో జనతా పార్టీ ఏర్పడింది. ఈ క్రమంలో కాంగ్రెస్ సర్కారును ఓడించి జనతా పార్టీ అధికారంలోకి వచ్చింది. దీంతో జనతా పార్టీ తరఫున మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రి అయ్యారు. అలాగే జనతా పార్టీ బిహార్ సహా 7 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందింది. దీంతో బిహార్ జనతా పార్టీ చీఫ్ సత్యేంద్ర నారాయణ్ సిన్హా ముఖ్యమంత్రి అయ్యారు. కానీ ఆయన బిహార్ ప్రభుత్వాన్ని రెండేళ్లు కూడా నడపలేకపోయారు. 1980 ఎన్నికలలో కాంగ్రెస్ మళ్లీ బిహార్‌లో అధికారంలోకి వచ్చింది. అందుకు ప్రధాన కారణం జనతా పార్టీ విచ్ఛిన్నం.

### ఐదుగా చీలిపోయిన జనతా పార్టీ

1980 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జనతా పార్టీ నుంచి విడిపోయిన ఐదు పార్టీలు విడివిడిగా పోటీ చేశాయి. బిహార్‌లో ఇందిరా గాంధీ కాంగ్రెస్ పార్టీ విజయానికి ఇదే ప్రధాన కారణం అయ్యింది. ఎందుకంటే ఐదు పార్టీలు ఒకదానికొకటి వేర్వేరుగా ఎన్నికల్లో పోటీ చేయడం వల్ల ఓట్లు చీలిపోయాయి. దీంతో కాంగ్రెస్ మరోసారి అధికారాన్ని చేజిక్కుకుంది. ఈ విధంగా, జనతా పార్టీ కేంద్రంలోనే కాకుండా బిహార్‌లో కూడా అధికారం కోల్పోయింది.

### లోక్ దళ్ విలీనం

మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్?కు చెందిన లోక్ దళ్?లో 1982లో చీలిక ఏర్పడింది. ఒక వర్గానికి చరణ్ సింగ్ నాయకత్వం వహించగా, మరొక వర్గానికి కర్పూరి ఠాకూర్, మధు లిమాయే, బిజు పట్నాయక్, దేవీ లాల్, జార్జ్ ఫెర్నాండెజ్ వంటి నాయకులు నేతృత్వం వహించారు. 1983లో కర్పూరి ఠాకూర్ నేతృత్వంలోని లోక్ దళ్, జనతా పార్టీలో విలీనం అయ్యింది. అదే సమయంలో చరణ్ సింగ్ వర్గంలోని లోక్ దళ్ కూడా 1988లో జనతా పార్టీలో విలీనం అయింది. దీంతో లోక్ దళ్ పార్టీ పూర్తిగా కనుమరుగైంది.

### విచ్ఛిన్నమైన జనతాదళ్

1988 అక్టోబర్ 11న జేపీ నారాయణ్ జయంతి సందర్భంగా వీపీ సింగ్ జనతాదళ్‌ను స్థాపించారు. 1989లో బోఫోర్స్ కుంభకోణం ఆరోపణలు రావడంతో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. దీంతో వీపీ సింగ్ నేషనల్ ఫ్రంట్‌ను స్థాపించి ప్రధాని అయ్యారు. ఆయనకు లెఫ్ట్ ఫ్రంట్, బీజేపీ బయటి నుంచి మద్దతు ఇచ్చాయి. జన్ మోర్చా, జనతా పార్టీ వర్గం, లోక్ దళ్ వర్గం, కాంగ్రెస్ జగ్జీవన్, తమిళ మున్నేట్ర మున్నాని వంటి పార్టీలు జనతాదళ్‌లో చేరాయి. 1996లో జనతాదళ్ యునైటెడ్ ఫ్రంట్ కింద ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ మెజారిటీ రాకపోవడంతో అది కాంగ్రెస్? మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే, ఆ ప్రభుత్వం ఎక్కువ కాలం కొనసాగలేదు. దీని తర్వాత, జనతాదళ్ వివిధ వర్గాలుగా విచ్ఛిన్నం కావడం ప్రారంభించింది. దీనిలో బిజు జనతాదళ్, రాష్ట్రీయ జనతాదళ్, జనతాదళ్ సెక్యులర్, జనతాదళ్ యునైటెడ్ వంటి ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయి. దీంతో అసలైన జనతాదళ్ పూర్తిగా కనుమరుగైంది. జననాయక్ కర్పూరి ఠాకూర్ 1970లో యునైటెడ్ సోషలిస్ట్ పార్టీ తరఫున బిహార్ సీఎం అయ్యారు. నేడు ఆ పార్టీ కూడా కనుమరుగైంది. నేడు కర్పూరి ఠాకూర్, రామ్ మనోహర్ లోహియా పార్టీల గురించి ఎవరూ చర్చించడం లేదు. వారి సిద్ధాంతం గురించి మాత్రమే చర్చ జరుగుతోంది. లాలూ ప్రసాద్ యాదవ్, నీతీశ్ కుమార్, ఉపేంద్ర కుష్వాహా వంటి నాయకులు వారి సిద్ధాంతాలను అనుసరిస్తున్నారు.

### దేశంలో ఎన్ని పార్టీలు అంటే?

ప్రస్తుతం దేశంలో 6 జాతీయ, 67 ప్రాంతీయ , 2854 నమోదైన గుర్తింపు లేని రాజకీయ పార్టీలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో అనేక కొత్త పార్టీలు పుట్టుకొస్తున్నాయి. కానీ వాటిలో చాలా వరకు ఎన్నికల తర్వాత అనామకంగా మారుతాయి. లాలూ ప్రసాద్ యాదవ్, నీతీశ్ కుమార్, రామ్ విలాస్ పాసవాన్ వంటి నాయకులు పెద్ద పార్టీల విడిపోయి సొంతంగా పార్టీలను పెట్టారు. దేశంలో, బిహార్‌లో పెద్ద పార్టీలు కనుమరుగైనప్పటికీ, వాటి నుంచి పుట్టుకొచ్చిన పార్టీలు రాణిస్తున్నాయి. దేశ, రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

# జీఎస్టీ సంస్కరణలతో చౌకగా నిత్యావసరాలు

- ఇది ప్రతీ భారతీయుడి ఘన విజయం
- దీపావళి కంటే ముందే అమల్లోకి
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**టి మీడియా, సెప్టెంబర్ 14, చెన్నై :**

జీఎస్టీ సంస్కరణలు ప్రతీ భారతీయ పౌరుడు సాధించిన ఘన విజయమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దేశంలోని ప్రతీ రాష్ట్రానికి ప్రత్యేక పండుగలు ఉన్నందున, ప్రధాని మోదీ నిర్దేశం మేరకు దీపావళి కంటే ముందే (సెప్టెంబరు 22 నుంచి) జీఎస్టీ సంస్కరణలను అమల్లోకి తేవాలని నిర్ణయించామని వెల్లడించారు. ఆదివారం చెన్నైలో 'చెన్నై సిటిజెన్స్ ఫోరమ్' ఆధ్వర్యంలో నిర్వహించిన 'ట్యాక్స్ రిఫార్మ్స్ ఫర్ రైజింగ్ భారత్' సదస్సులో నిర్మల ప్రసంగించారు. ఉదయం నుంచి రాత్రి వరకు దేశ ప్రజలు వినియోగించే వస్తు, ఉత్పత్తులన్నీ జీఎస్టీ సంస్కరణలతో చౌకగా మారుతాయన్నారు. 12 శాతం జీఎస్టీ శ్లాబ్‌లోని 99 శాతం వస్తు, ఉత్పత్తులన్నీ 5 శాతం జీఎస్టీ స్లాబ్‌లోకి చేరుతాయని చెప్పారు.

### వస్తువుల ఉత్పత్తి వ్యయాలు తగ్గిపోతాయి

గత 8 ఏళ్లలో దేశంలోని దాదాపు 1.5 కోట్ల వ్యాపారాలు జీఎస్టీ వ్యవస్థ పరిధిలోకి వచ్చాయని నిర్మలా సీతారామన్ తెలిపారు. అంతకుముందు 66 లక్షల వ్యాపారాలే పన్ను వ్యవస్థ పరిధిలో ఉండేవన్నారు. తాజా జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా వస్తు, సేవల శ్లాబ్‌ల వర్గీకరణను సరళతరం చేశామన్నారు. ఇకపై జీఎస్టీ శ్లాబ్‌ల వర్గీకరణలో సమస్యలు తలెత్తకుండా చూసేలా ఈ సంస్కరణలు ఉన్నాయని పేర్కొన్నారు.




వీటివల్ల చాలా వస్తువుల ఇన్‌పుట్ (ఉత్పత్తి) వ్యయాలు గణనీయంగా తగ్గిపోతాయని ఆమె చెప్పారు. ఫలితంగా అవి చౌకధరలకు ప్రజలకు లభిస్తాయన్నారు. గత 8 నెలల పాటు లోతైన అధ్యయనం చేశాకే ఈమేరకు జీఎస్టీ సంస్కరణలు చేశామని నిర్మల తెలిపారు. ఈ విధానపరమైన మార్పులు చేసేందుకు 8 నెలల సుదీర్ఘ కసరత్తు తమకు ఎంతో దోహదం చేసిందన్నారు.

### దీపావళి కంటే ముందే దీపావళి కానుక ఇచ్చారు

జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశ ప్రజలకు ప్రధాని మోదీ దీపావళి కంటే ముందే దీపావళి కానుక ఇచ్చారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ తెలిపారు. దేశ ప్రజల సంక్షేమం కోసమే జీఎస్టీ శ్లాబ్‌లను రెండుకు తగ్గించారన్నారు. ఇలాంటి సంక్షేమ సంస్కరణలు చేయడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ఇందుకుగానూ ప్రధాని మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ఒక తీర్మానాన్ని దిల్లీ బీజేపీ ఆమోదించిందని ఆయన చెప్పారు. వచ్చే వారం నుంచి దేశ రాజధానిలోని 70 ఏరియాల్లో దిల్లీ వాణిజ్య సంఘాలు ధన్యవాద ఉత్సవాలను నిర్వహించబోతున్నాయని వెల్లడించారు. ఆదివారం దిల్లీలో విలేకరులతో తరుణ్ చుగ్ మాట్లాడారు. రూ.12 లక్షల దాకా వార్షిక ఆదాయం కలిగిన ప్రజలకు పన్ను మినహాయింపు ఇచ్చే నిర్ణయాన్ని కూడా ఈ ఏడాదిలోనే మోదీ సర్కారు తీసుకుందని ఆయన గుర్తు చేశారు. ఈ నిర్ణయాలపై అంతటా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. ప్రధాని మోదీ సారథ్యంలో భారతదేశం ముమ్మందుకు సాగుతోందన్నారు. ఇప్పటికే ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగిందని తరుణ్ చుగ్ గుర్తుచేశారు.

### ఇక 5 శాతం, 18 శాతం శ్లాబ్‌లే

తాజా సంస్కరణల ప్రకారం 5 శాతం జీఎస్టీ శ్లాబ్ పరిధిలో చాలావరకు నిత్యావసర వస్తువులే ఉంటాయి. ఈ జాబితాలో ఆహార ఉత్పత్తులు, వెన్న, నెయ్యి, జున్ను, డెయిరీ ఉత్పత్తులు, ప్రీ-ప్యాకేజ్డ్ నమ్కీన్లు, భుజియా, మిక్చర్లు, వంట సామగ్రి ఉన్నాయి. వీటితో పాటు వ్యవసాయ పరికరాలు, హస్తకళా వస్తువులు, చిన్నతరహా పరిశ్రమల ఉత్పత్తులు, వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ కిట్లు కూడా 5 శాతం శ్లాబ్‌లోనే ఉన్నాయి. ఆరోగ్య, జీవిత బీమా పాలసీలతో పాటు పలు విద్య, ఆరోగ్య సంరక్షణ సేవలను జీఎస్టీ నుంచి పూర్తిగా మినహాయించారు.

12 శాతం జీఎస్టీ శ్లాబ్‌ను తొలగించి, దానిలోని 99 శాతం వస్తువులను 5 శాతం శ్లాబ్‌లోకి చేర్చారు. 28 శాతం శ్లాబ్‌లోని చాలావరకు వస్తువులను 18 శాతం శ్లాబ్‌లోకి చేర్చారు. ఇకపై 5 శాతం, 18 శాతం అనే రెండు జీఎస్టీ శ్లాబ్‌లే అమల్లో ఉంటాయి. ఈమేరకు మార్పులు చేస్తూ సెప్టెంబరు 3న జరిగిన 56వ జీఎస్టీ మండలి సమావేశంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.


2లో..
కార్మిక సంక్షేమ బోర్డులో అక్రమాలు

3లో..
బ్లాక్ స్పాట్స్‌కు కేరాఫ్ రాజీవ్ రహదారి

2లో..
స్కూల్ ఫీజులు నిర్మాతలే చెల్లించాలా.?


# తొలి జాతీయ మహిళా సాధికారత సదస్సు

### - హాజరైన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

**టీ మీడియా, సెప్టెంబర్ 14,తిరుపతి :** తిరుపతిలో తొలి జాతీయ మహిళా సాధికారత సదస్సు జరిగింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆధ్వర్యంలో 'వికసిత్ భారత్‌కు మహిళల నాయకత్వం' అనే నినాదంతో ఈ సదస్సును నిర్వహించారు. రెండు రోజుల సదస్సులో భాగంగా నేడు తిరుపతిలోని రాహుల్ కన్వెన్షన్‌లో సదస్సును ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో పాటు రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ సింగ్, ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. అలాగే ఈ సదస్సుకు శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, మంత్రి పయ్యావుల కేశవ్, పార్లమెంట్ కమిటీ (మహిళా సాధికారత) ఛైర్‌పర్సన్ దగ్గుబాటి పురందేశ్వరితో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూటమి నేతలు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ




సందర్భంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ, మహిళలకు గౌరవం ఇవ్వడం ఆది నుంచి వస్తున్న భారత సంప్రదాయమని అన్నారు. మహిళాశక్తికారణంగానే ఇవాళ ప్రపంచంలోనే భారత్‌ముఖ్యదేశంగా అవతరించింది. భరతభూమిలో మహిళా నాయకత్వం శతాబ్దాలకు ముందే ప్రారంభమైంది. ఇవాళ అనేక రంగాల్లో నాయకత్వ స్థానాల్లో రాణిస్తున్నారు. రాజకీయాలు, శాస్త్ర సాంకేతిక రంగాలు, సైన్యంలోనూ కీలకపాత్ర పోషిస్తున్నారు. ఆదివాసీ నేపథ్యం నుంచి వచ్చిన మహిళ ప్రస్తుతం రాష్ట్రపతిగా ఉన్నారు. మహిళా సాధికారత ఒక్కరోజులో సాధ్యం కాదు. అనేక కార్యక్రమాలు చేపడుతూ ఉంటే సాధ్యమవుతుంది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చట్టం చేశాం" అని ఓం బిర్లా తెలిపారు.

### ఎన్టీఆర్‌కు ప్రణామాలు

మహిళా సాధికారత కోసం ఎన్టీఆర్ ఎంతో కృషి చేశారని ఆయనకు ప్రణామాలని రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ సింగ్ అన్నారు. అభివృద్ధి చెందిన ఎన్నో దేశాలు మహిళలకు ప్రాధాన్యత ఇచ్చాయని చెప్పారు. మహిళల సాధికారతకు ప్రధాని మోదీ అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. బిహార్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో తొలిసారిగా మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేశామని హరివంశ్ తెలిపారు. జన్‌ధన్ యోజనలో సగానికిపైగా మహిళలకు ఖాతాలు ఉన్నాయని చెప్పారు. ఉమ్మడి ఏపీని టెక్నాలజీ హబ్‌గా తీర్చదిద్దడంలో సీఎం చంద్రబాబు కీలక పాత్ర పోషించారన్నారు. శ్రీసిటీలో సగానికి పైగా మహిళలు ఉద్యోగాలు చేస్తున్నారన్నారు.

### స్వాతంత్ర్య ఉద్యమంలో మహిళలు

మహిళా సాధికారతకు అనేక పథకాలు తీసుకొచ్చామని పార్లమెంట్ కమిటీ (మహిళా సాధికారత) ఛైర్‌పర్సన్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. బేటీ బచావో-బేటీ పడావో, మహిళా సమ్మాన్ నిధి సహా అనేక పథకాలు వచ్చాయని చెప్పారు. సామాజిక అడ్డంకులను అధిగమించి అనేక మంది మహిళలు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారన్నారు.

### అసెంబ్లీకి రాకపోయినా జీతాలు

కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకపోయినా జీతం తీసుకుంటున్నారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. "ప్రజలు మనల్ని ఎన్నుకున్నది ప్రజా సమస్యలు పరిష్కరించడానికే. ఉద్యోగాలకు రాకపోతే ఉద్యోగులపై చర్యలు తీసుకుంటున్నాం. చిరుద్యోగులు సైతం 'నో వర్క్ - నో పే' విధానం అనుసరిస్తున్నారు. అసెంబ్లీకి రాకపోతే తీసుకోవాల్సిన చర్యలపై లోక్‌సభ స్పీకర్ మార్గదర్శకాలు ఇవ్వాలి. మహిళా సాధికారత కోసం పార్టీలకతీతంగా కృషి చేయాలి. మహిళలకు ఆస్తిలో సగభాగం ఇవ్వాలని చెప్పిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్. ఏపీ మంత్రివర్గంలో ముగ్గురు మహిళలున్నారు" అని అయ్యన్నపాత్రుడు తెలిపారు.

### మహిళా సాధికారత కోసం కార్యక్రమాలు

పథకాల అమలు ద్వారానే మహిళా సాధికారత సాధించలేమని మంత్రి కేశవ్ అభిప్రాయపడ్డారు. అభివృద్ధిలో సమాన భాగస్వామ్యం కల్పించాలని చట్టసభల మహిళా సాధికార కమిటీల జాతీయ సదస్సులో స్పష్టం చేశారు. దార్శనిక నాయకుడు చంద్రబాబు నేతృత్వంలో ఏపీలో మహిళా సాధికారత కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని పయ్యావుల కేశవ్ తెలిపారు.

### సీఎం చంద్రబాబు తిరుపతి పర్యటన రద్దు

అయితే ఏపీ సీఎం చంద్రబాబు తిరుపతి పర్యటన రద్దయింది. వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో పర్యటన రద్దయినట్లు అధికారులు తెలిపారు. తిరుపతిలో మహిళా సాధికారత సదస్సులో సీఎం పాల్గొనాల్సి ఉంది. అయితే అమరావతి-తిరుపతి మధ్య దట్టమైన మేఘాలు అలముకొని ఉండటంతో ఏవియేషన్ అధికారులు క్లియరెన్స్ ఇవ్వలేదు. దీంతో పర్యటన రద్దయింది.

# కార్మిక సంక్షేమ బోర్డులో అక్రమాలు

- బోగస్ క్లెయిమ్‌లతో బీమా సొమ్ము స్వాహా
- అంతర్గత విచారణ చేస్తున్న ఉన్నతాధికారులు

**టి మీడియా, సెప్టెంబర్ 14, హైదరాబాద్ బ్యూరో:**

హైదరాబాద్ సంతోష్?నగర్?కు చెందిన వి.రవి నిర్మాణరంగ కూలీగా పని చేసేవాడు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో 2019లో సభ్యుడి (రి.నం. ఏఎల్?వోహెచ్?వైడీ 25/2019/00272)గా చేరారు. ఆయన 2020లో ప్రమాదవశాత్తు మరణించారు. అయితే కుటుంబ సభ్యులు ఆయన పేరున ఉన్న బీమా సొమ్ము కోసం 2022లో ఆర్టీసీ క్రాస్?రోడ్డులోని సర్కిల్-25 కార్మిక శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. ఆపై దరఖాస్తు స్థితి గురించి అడిగారు. వారేమో సాఫ్ట్?వేర్?లో ఇబ్బందులున్నాయని, ఆన్?లైన్?లో రిజిస్టర్ కాలేదంటూ దాటవేశారు. తర్వాత దస్త్రం పోయిందని చెప్పడంతో 2024లో మరోసారి దరఖాస్తు చేసినా, అది కూడా దొరకడం లేదంటూ దాటవేశారు.దీంతో బాధితురాలు ఆరా తీయగా, అదే రిజిస్ట్రేషన్? నంబరుపై బోగస్ క్లెయిమ్?లు సృష్టించి మంచిర్యాల జిల్లా ఖానాపూర్?లోని ఒక మహిళ పేరిట రెండుసార్లు రూ.6.30 లక్షల చొప్పున రూ.12.60 లక్షల సొమ్ము స్వాహా అయినట్లు వెల్లడైంది. చనిపోయిన రవి ఫొటోను కొనసాగించి రవి, ఆయన తండ్రి పేర్లను మార్చేసి ఆర్థిక సహాయాన్ని పక్కదారి పట్టించారు.గరిష్టంగా రూ.6.30 లక్షలు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులోని సభ్యులకు ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది.



సభ్యుడు సహజ మరణం చెందినా, ప్రమాదంలో దుర్మరణం పాలైనా, దివ్యాంగుడైనా పరిహారం చెల్లిస్తుంది. అంత్యక్రియల ఖర్చును కూడా భరిస్తుంది. ఈ పరిహారం గరిష్టంగా రూ.6.30 లక్షలు ఉంటుంది. కార్మికుల కుటుంబాల్లోని ఇద్దరు ఆడపిల్లల వివాహాలకు సాయం అందిస్తుంది. కార్మికురాలైతే ప్రసూతికి నగదు ఇస్తుంది.

**మానవతా దృక్పథంతో :**

బోర్డులో నమోదు కాని కార్మికులు మరణించినా మానవతా దృక్పథంతో కొంత మొత్తం సాయం చేస్తుంది. ఈ పథకాలు అమలుకు రూ.10 లక్షలకు మించిన విలువ ఉన్న నిర్మాణ పనుల్లో 1 శాతం సెస్?గా ప్రభుత్వం వసూలు చేస్తోంది. ఈ సెస్? రూపంలో ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి రూ.800 కోట్ల వరకు వసూలవుతున్నాయి. ఈ సొమ్ముపై వచ్చే వడ్డీతో బోర్డు సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది.

**అక్రమాలు ఇలా**

చనిపోయిన కార్మికుల పేరిట కాకుండా బోర్డు, సభ్యత్వానికి ఎలాంటి సంబంధం లేని తప్పుడు వ్యక్తుల పేరిట క్లెయిమ్?లు సృష్టించి సొమ్ము పక్కదారి పట్టిస్తున్నారు.రెండేళ్ల క్రితం వరకు ఆన్?లైన్? వ్యవస్థ లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని కొందరు అధికారులు, కిందిస్థాయి సిబ్బంది ఇష్టానుసారం వ్యవహరించారు. రిజిస్ట్రేషన్? వివరాల్లో కార్మికుల, వారి తల్లిదండ్రుల పేర్లను, ఫోన్? నంబర్లను మార్చేసి కుంభకోణాలకు పాల్పడ్డారు.ఇటీవల ఓ కేసులో ఇంటి పేరుగా 'వి' అని ఉంటే దాన్ని 'వుంటూరిగా' మార్చివేశారు. తండ్రి పేరును 'కిషన్'?కు బదులుగా 'రాజం'గా మార్చారు. మరణించిన అసలు వ్యక్తి ఫొటో కొనసాగించి, బీమా పరిహారాన్ని స్వాహా చేశారు. ఆన్?లైన్? దరఖాస్తులు వచ్చాక కొందరు మీ-సేవా నిర్వాహకుల పాత్ర ఉంటోంది. హైదరాబాద్?లో నమోదైన చనిపోయిన వ్యక్తి పేరిట గద్వాలలోని ఒక మీ-సేవా కేంద్రంలో ఒకటి, సిద్దిపేట జిల్లా హుస్నాబాద్?లోని మీ-సేవా కేంద్రంలో మరొకటి ఇలా దరఖాస్తులు చేయడం గమనార్హం. సంవత్సరాలు గడుస్తున్నా క్లెయిమ్?లు రాకపోవడంతో వాకబు చేస్తున్న బాధితులు అప్పటికే తప్పుడు పేర్ల మీద క్లెయిమ్? మంజూరైనట్లు తెలుసుకుని ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారులు అంతర్గతంగా విచారణ జరుపుతున్నారు.

**బోర్డులో ఇలా :**

నమోదైన కార్మికుల సంఖ్య : 28.72 లక్షల మంది,బీమాకు అర్హులైన వారు : 15.06 లక్షలు ఇప్పటివరకు మొత్తం క్లెయిమ్?లు : 3.66 లక్షలు,మంజూరైన క్లెయిమ్?లు : 2.93 లక్షలు,పదేళ్లలో బోర్డు ఖర్చు చేసిన మొత్తం : రూ.3,299 కోట్లు,సెస్? రూపంలో వసూలైంది : రూ.5,517 కోట్లు.



# పేద కుటుంబాలకు ఆర్థిక అండ

- పీఎస్ఆర్ ట్రస్ట్ తోడ్పాటు

**టి మీడియా,సెప్టెంబర్ 14,తిరుమలాయపాలెం :**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తిరుమలాయపాలెం మండల పరిధిలో ఆగస్టు 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు మరణించిన కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున ఆదివారం ఆర్థిక సాయం అందజేసింది. తిరుమలాయపాలెం, పిండిప్రోలు, తెట్టెలపాడు, కేశవాపురం, అజ్మీర్ తండా, హైదర్ సాయిపేట, జోగులపాడు, చంద్రు తండా, పాతర్లపాడు, దమ్మాయిగూడెం, ఏలూవారిగూడెం, బీరోలు, బచ్చోడు, బచ్చోడు తండా, జూపేడ, సోలీపురం, కాకరవాయి, సుద్దవాగు తండా, రఘునాథపాలెం, హస్నాబాద్, సుబ్లేడు, ఇస్లావత్ తండా, మహ్మదాపురం, మేడిదపల్లి, తాళ్లచెర్వు, ఎర్రగడ్డ, కొక్కిరేణి గ్రామాల్లోని 70 కుటుంబాలకు ఈ సాయం అందజేయబడింది. కష్టకాలంలో పేదలకు అండగా నిలిచే ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు

# జియో థర్మల్ ప్రాజెక్టును పరిశీలించిన డైరెక్టర్

**టి మీడియా, సెప్టెంబర్ 14, పినపాక ప్రతినిధి:**



మణుగూరు మండలంలోని, పగిడే రులో ఉన్న జియో థర్మల్ ప్రాజెక్టును ఆదివారండైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్)కొప్పుల వెంకటేశ్వర్లు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్ , ఓ ఎన్ జి సి డైరెక్టర్ ఆఫ్ జనరల్ సునీల్ కుమార్ , జనరల్ మేనేజర్ ఎస్ ఎస్ మాయల్ , జనరల్ మేనేజర్ కిరణ్ తో కలిసి పరిశీలించారు.ఈ పర్యటనలో ముందుగా డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు మరియు సంబంధిత అధికారులు పగిడేరు సింగరేణి జియో థర్మల్ విద్యుత్ ప్లాంట్ సందర్శించారు. ప్రస్తుతం ఉత్పత్తి సామర్థ్యం 20 కిలో వాట్స్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్య పెంపుకు అవకాశాలు పరిశీలించాలని సంబంధిత అధికారులతో సమాలోచనలు జరిపారు.అనంతరం పీ కే ఓసి 2 గనిని వ్యూ పాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను సందర్శించారు. భారీ వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలగకుండా ఓపెన్ కాస్ట్ గనులలో చేరే వర్షపు నీరుని బయట పంపే విధంగా ముందస్తు చర్యలు చేపట్టి సరిపడే మోటర్లు కండిషన్లు ఉండేలా సంబంధిత బాధ్యులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలని, బొగ్గు రవాణాకు సంబంధించి ఎలాంటి ఆటంకాలు లేకుండా తగుచర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్య క్రమంలో జిఎం ( ఆర్ అండ్ డి ) కనకయ్య , జిఎం( ఎక్స్ ప్లోరేషన్ ) శ్రీనివాస్ , ఏజీఎం పంకజ్, డీజీఎం ( ఎక్స్ ప్లో రేషన్ ) రాజ్ కుమార్, డీజీఎం( ఆర్ అండ్ డి ) శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ బి. శ్రీనివాస్ , ఇన్చార్జి ప్లానెట్ ఆఫీసర్ వీరభద్ర రావు , ఎస్ ఓ టు జి ఎం బి. శ్రీనివాస్ , ఆర్ అండ్ డి జనరల్ మేనేజర్ కనకయ్య , ఎక్స్ ప్లో రేషన్ జనరల్ మేనేజర్ బి ఎస్ రావు , ప్రాజెక్ట్ ఇంజనీర్ పీకే ఓసి వీరభద్రుడు , పీకే ఓసి 2 మేనేజర్ సురేష్ , ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కె శ్రీనివాస్ , ఏరియా సర్వే ఆఫీసర్ దయాకర్ , సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ బబుల్ రాజ్ పాల్గొన్నారు.

# ఉదయమైతే రూ.100

## సాయంత్రమైతే రూ.500

- ఓపీ ఫీజుతో భయపెడుతున్న నిమ్స్



**టి మీడియా, సెప్టెంబర్ 14, హైదరాబాద్ బ్యూరో:**

నిమ్స్‌లో సాయంత్రం ఓపీ సేవలపై సరైన దృష్టి సారించడం లేదు. కేవలం కొన్ని విభాగాలకే పరిమితం చేసి నామమాత్రంగా నడుపుతున్నారు. ఉదయం ఓపీ సేవలతో పోల్చితే, సాయంత్రం ఓపీ ఛార్జీలు ఎక్కువ కావడంతో రోగుల నుంచి అనుకున్నంత స్పందన కనిపించడం లేదు. ఉదయం ఓపీకి ఆరోగ్యశ్రీ కాకుండా ఇతరుల నుంచి రూ.100 వసూలు చేస్తున్నారు. అదే సాయంత్రం అయితే రూ.500 నిర్ణయించారు. దీంతో ఉదయం వేళ రద్దీతో కిటకిటలాడుతోంది.

**ఆరోగ్యశ్రీ ఉంటే అవి కూడా ఉచితమే**

ఏటా నిమ్స్‌లో ఓపీ 20-30 శాతం అదనంగా పెరుగుతోంది. కొన్ని విభాగాల్లో ప్రైవేటుకు దీటుగా ఇక్కడ సేవలు అందుతుండటం, ప్రైవేటు ఆసుపత్రులతో పోల్చితే నాలుగో వంతు తక్కువకే సేవలు అందుతుండటంతో చాలామంది నిమ్స్ బాట పడుతున్నారు. ఉదాహరణకు కొన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఐసీయూలో ఉంటే రోజుకు రూ.60 వేల నంచి రూ.లక్ష వసూలు చేస్తున్నారు. అదే నిమ్స్ ఐసీయూలో రూ.10-15 వేలలోపే చెల్లిస్తే సరిపోతుంది. ఆరోగ్యశ్రీ ఉంటే అవి కూడా ఉచితమే. దీంతో చిరుద్యోగులు, తక్కువ ఆదాయ వర్గాలు, ఫించన్‌దారులు నిమ్స్ సేవలపై ఆధారపడుతున్నారు.

**డాక్టర్లు సైతం ఆసక్తి చూపించడం లేదు**

సాయంత్రం ఓపీలను బలోపేతం చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. కేవలం కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, రుమటాలజీ విభాగాలకు సంబంధించి మాత్రమే సాయంత్రం ఓపీలు చూస్తున్నారు. కొన్ని విభాగాల్లో సాయంత్రం రోగులను చూసేందుకు వైద్యులు సైతం ఆసక్తి చూపడం లేదు.

**ఏ పరంగా చూసినా అన్ని తక్కువే :**

రాష్ట్రవ్యాప్తంగా రోగులు మెరుగైన సేవల కోసం నిమ్స్?కు వస్తుంటారు. తక్కువ ఖర్చుతో ప్రైవేటు ఆసుపత్రి మాదిరి చికిత్స ఇక్కడ అందించడంతో భారీగా వస్తుంటారు. అలాగే ఆరోగ్య శ్రీ పైనా ఉచితంగా చికిత్స అందిస్తారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో శస్త్ర చికిత్స చేయాలి అంటే రూ.లక్షల్లో ఫీజులు వసూలు చేస్తారు. అదే నిమ్స్?లో అయితే ఆరోగ్య శ్రీ కార్డు ఉంటే ఉచితం. అలాగే బెడ్? ఛార్జీలు ఇవన్నీ తక్కువగా ఉంటాయి. ఏ పరంగా చూసినా తక్కువ ఖర్చుతో కూడిన సేవలు అందుతాయి. దీంతో చాలా వరకు నిమ్స్?కే ప్రాధాన్యత ఇస్తారు.

**సాయంత్రానికి నాలుగు రేట్లు పెరిగిన ఫీజు**

ఉదయం 4 వేల మంది వస్తుంటే, సాయంత్రం 200 దాటడం లేదు. ఫలితంగా ఉదయం రోగుల రద్దీ పెరిగి సేవలపై ప్రభావం పడుతోంది. సాయంత్రం ఓపీ ఛార్జీలపై రోగుల నుంచి విమర్శలున్నాయి. ఏకంగా రూ.500 ఛార్జీలంటే ఎలా అని అంటున్నారు. తగ్గిస్తే చాలా మంది సాయంత్రం సేవలను వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని చెబుతున్నారు.

# సన్న బియ్యాన్నీ అమ్మేసుకుంటున్నారు

- సరిహద్దులు దాటించేస్తున్నారు
- అంతర్రాష్ట్రాలకు తరలింపు

**టి మీడియా, సెప్టెంబర్ 14, హైదరాబాద్ బ్యూరో:**

పదేళ్ల వరకు రేషన్? షాపుల్లో పేదల కడుపు నింపడానికి దొడ్డు బియ్యాన్ని ఇచ్చేవారు. వాటిని వారు తినలేక ఎన్నో అవస్థలు పడేవారు. ఎవరైనా కొంటాను అంటే వారికి విక్రయించేవారు. కానీ ఆ తర్వాత మారిన ప్రభుత్వంతో ఈ ఏడాది ఉగాది నుంచి ఉచిత బియ్యం పంపిణీలో భాగంగా సన్న బియ్యాన్ని ఇస్తున్నారు. దీంతో ప్రతి ఒక్కరూ రేషన్?షాపుల్లో బియ్యం తీసుకుంటున్నారు. ఈ బియ్యాన్ని ఇంటిఅవసరాలకువినియోగించకుండా అమ్మితే రేషన్?కార్డు రద్దు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా హెచ్చరించింది. అయినా కొందరు వాటిని పక్కదారి పట్టించి బ్లాక్ మార్కెట్?లో విక్రయిస్తున్నారు. మొదట్లో వీటి విక్రయాలు కాస్త తగ్గగా, గత నెల రోజులుగా దందా మళ్లీ మొదలైంది. ఉమ్మడి మెదక్?, వికారాబాద్? జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఇటీవల అక్రమంగా తరలిస్తున్న సన్నబియ్యం పట్టుబడటమే ఇందుకు నిదర్శనం.

**నిఘా పెంచితేనే అడ్డుకట్ట**

గతంలో దొడ్డుబియ్యం రవాణాను అడ్డుకునేందుకు అటు పోలీసులు, ఇటు పౌరసరఫరాల శాఖ, ఎన్?ఫోర్స్?మెంటు బృందాలు, విజిలెన్స్? వేర్వేరుగా తనిఖీలు చేపట్టేవి. ప్రస్తుతం సన్నబియ్యం ఇస్తుండటంతో వీటి అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిందనే ఉద్దేశంతో ఈ బృందాలు రిలాక్స్? అయ్యాయి. తిరిగి అక్రమ దందా జోరందుకుంటున్న నేపథ్యంలో సంబంధిత విభాగాలు నిఘా పెంచాలి. అలాగే తనిఖీలు చేపడితేనే అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంది.



**పల్లెలు, పట్టణాల్లో సేకరణ**

గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు కిలోకు రూ.10 నుంచి రూ.15 చొప్పున లబ్ధిదారులు వ్యాపారులకు విక్రయించేవారు. ఇప్పుడు సన్నబియ్యం కావడంతో కిలో రూ.20 నుంచి రూ.25 వరకు అమ్ముతున్నారు. ఉమ్మడి మెదక్?, వికారాబాద్? జిల్లాల్లో ప్రతి నెలా వస్తున్న కోటాలో దాదాపు 10-20 శాతానికి పైగా పక్కదారి పట్టేలా వ్యాపారులు చూస్తున్నారు. ఇలా తమ దందాను సిద్ధం చేసుకున్నారు.పల్లెలు, పట్టణాల నుంచి సేకరించిన సరకును కొందరు ఇళ్లలో నిల్వ చేసుకుంటున్నారు. అర్ధరాత్రి సమయంలో గుట్టుచప్పుడు కాకుండా అంతర్రాష్ట్ర సరిహద్దులను దాటించేస్తున్నారు. అలాగా గుజరాత్?, మహారాష్ట్రకు తరలించేస్తున్నారు.కొన్నిచోట్ల దుకాణాల వద్దే విక్రయాలు : సిద్ధిపేట, దుబ్బాక, మిరుదొడ్డి దళారులు ఇంటింటికీ వెళ్లి సన్నబియ్యం సేకరిస్తున్నారు. రేషన్?కార్డుదారులు కొందరు సన్నబియ్యం నాణ్యంగా లేవనే ఉద్దేశంతో రేషన్? దుకాణాల వద్దే విక్రయించేస్తున్నారు. సంగారెడ్డి, పటాన్?చెరు, కంది, ఇంద్రేశం, మెదక్? జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది.శంకర్?పల్లి, పటాన్?చెరు ప్రాంతాల్లో సేకరించిన 311 క్వింటాళ్ల రేషన్? బియ్యాన్ని గుజరాత్?కు లారీలో తరలిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా మాడ్గి చౌరస్తా వద్ద పోలీసులు ఆ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కుల్కచర్లలో ఓ వ్యక్తి 5 క్వింటాళ్ల రేషన్? బియ్యాన్ని ఆటోలో తలిస్తుండగా పోలీసులు వాటిని పట్టుకున్నారు. దౌల్తాబాద్? మండలం గోకపస్లాబాద్?లో ఆటోలో తరలిస్తున్న పది క్వింటాళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేశారు.ఆ మధ్య దొడ్డు బియ్యం కూడా ఇలానే పక్కదారి పట్టడంతో విజిలెన్స్? అధికారులు వరుస దాడులతో ఎక్కడికక్కడ అక్రమ బియ్యం ముఠాలను అడ్డుకున్నారు.



# మేఘన్న అభయ హస్తం

- మంద ఈదన్న కుటుంబానికి ఆర్థిక సాయం

**టి మీడియా, సెప్టెంబర్ 14 ,వనపర్తి బ్యూరో :**

వనపర్తి మున్సిపాలిటీ 12వ వార్డు రాజనగరంలో అనారోగ్యంతో మరణించిన మంద ఈదన్న కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి, వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులు వనపర్తి %మీూా% తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ సహకారంతో రాజనగరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ద్వారా మంద ఈదన్న కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగిందిఇట్టి కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెండెం కురుమూర్తి ఆటో, సారగండ్ల మన్యం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడుగు రామకృష్ణ, ఉపాధ్యక్షుడు మల్లిపెద్ది భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొడుగు వెంకటయ్య, నాగిరెడ్డి,దేశెట్టి ఉప్పరి రాములు,సంజీవ్ సాగర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు పచ్చళ్లకు అధిక డిమాండ్

- అందుబాటులో 40 రకాలు
- దేశ, విదేశాల్లో భలే గిరాకీ



**టి మీడియా, సెప్టెంబర్ 14, గుంటూరు :**

గుంటూరు జిల్లా పచ్చళ్లు, పొడుల ఉత్పత్తులకు ప్రసిద్ధి గాంచింది. గుంటూరు నగరానికి చెందిన వాసు హైదరాబాద్‌లో ఉన్న ఆత్మీయ స్నేహితుడిని కలవడానికి చాలాకాలం తరువాత వెళ్తుండడంతో బాగా ఆలోచించి ఓ పది రకాల పచ్చళ్లు ప్యాకింగ్ చేయించి తీసుకెళ్లారు. వాటిని రుచి చూసిన ఆ స్నేహితుడి మనసు ఆనందంతో ఉప్పొంగిపోయింది. దుబాయ్‌లో డ్రైవరుగా పని చేస్తున్న పల్నాడు జిల్లావాసి వినీత్ ఇటీవల స్నేహితుడి ద్వారా ఓ పది రకాల పచ్చళ్లు, పది రకాల కారపు పొడులు రప్పించుకున్నారు.అమెరికాలో స్థిరపడిన బాపట్ల జిల్లావాసి నాగేశ్వరరావు కుటుంబం ఓ శుభ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఇటీవల స్వస్థలానికి వచ్చారు. పిల్లల కోరిక మేరకు పచ్చళ్లు, పొడులు ప్యాక్ చేయించి తీసుకెళ్లారు. అక్కడా దొరుకుతాయి కదా అంటే వాటిలో గుంటూరు మిర్చి ఘాటు, రుచి ఉండవుగా అన్నది వారి మాట.

**గుంటూరు పచ్చళ్లకు అధిక డిమాండ్**

రుచులయందు గుంటూరు మిర్చి ఘాటే వేరయా అని మనదేశం వారేకాదు, విదేశీయులు సైతం ఈ రుచులకు ఫిదా అవుతున్నారంటే అది ఘాటు గొప్పదనమే అని చెప్పాలి. ఈ మిర్చితో తయారు చేస్తున్న పచ్చళ్లు, పొడులను దేశ, విదేశీయులు రుచిని ఆస్వాదిస్తున్నారు. గుంటూరు పచ్చళ్లకు అధికంగా గిరాకీ పెరగడంతో తయారీ, వాటి అమ్మకాలూ అదే స్థాయిలో ఉండటం గమనార్హం. అందుకు అనుగుణంగానే ఎక్కువగా ఆన్‌లైన్ ఆర్డర్ల ద్వారా కార్యకలాపాలు నడుస్తున్నాయి. దీంతో వ్యాపారం రూ.కోట్లలో పెరిగింది.

**అందుబాటులో 40 రకాల పచ్చళ్లు**

ఇందులో ప్రధానంగా గోంగూర, పండుమిర్చి, ఆవకాయ, కొత్తిమీర, పుదీనా, ఉసిరికాయ ఇలా దాదాపు 40 రకాల పచ్చళ్లు అందుబాటులో ఉన్నాయి. నల్లకారం, ఇడ్లీకారం, కొబ్బరికారం, శనగపప్పు కారం, పచ్చిమిర్చి నెయ్యి, పుదీనా, గుమ్మడి గింజలు, అవిసె గింజలు, మునగాకు, పల్లీ, నువ్వులు, కొబ్బరి కారాలు దేనికదే ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. దీనికితోడు సుమారు 45 రకాల పొడులు తయారవుతున్నాయి.హోల్‌సేల్ దుకాణాలకు కేంద్రంగా కొత్తపేట ఉంది. మంగళగిరిలో పికిల్స్? కోసం పెద్ద యూనిట్లు ఉన్నాయి. లక్ష్మీపురం, కొరిటెపాడు, పండరీపురం తదితర ప్రాంతాల్లోనూ చిరు వ్యాపారులు ఉన్నారు.విదేశాలకు భారీ ఎత్తున ఎగుమతి: పొన్నూరు సమీపంలోని నాలుగైదు గ్రామాలు ఈ పచ్చళ్ల ఉత్పత్తులపైనే ఆధారపడ్డాయి. బాపట్ల, పల్నాడు జిల్లాల్లోనూ క్రమేణా విస్తరిస్తున్నాయి.అమెరికా, ఆస్ట్రేలియా, జర్మనీ, దుబాయ్, లండన్, స్విట్జర్లాండ్, గల్ఫ్ ప్రాంతాలకు ఎక్కువ పార్సిళ్లు వెళ్తున్నాయి. ఆన్‌లైన్ ఆర్డర్లు బాగా పెరిగాయని వ్యాపారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జమ్ము కశ్మీర్ నుంచి ఎక్కువ డిమాండ్ ఉందన్నారు. తమిళనాడు, బెంగళూరు, హైదరాబాద్ నుంచీ ఆర్డర్లు ఎక్కువేనని తెలిపారు. స్వీట్లు, తినుబండారాల మాదిరిగా పచ్చళ్లు, పొడులను కూడా గిఫ్ట్ ప్యాక్‌లుగా వ్యాపారులు అందిస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే ప్యాకింగ్ చేస్తున్నామని వ్యాపారులు వెల్లడించారు.

# స్కూల్ ఫీజులు నిర్మాతలే చెల్లించాలా.?

- ఉచితాలు కావాలా.. సిగ్గుచేటు
- బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్



**టి మీడియా, సెప్టెంబర్ 14, ముంబై :**

సినీ ఇండస్ట్రీలో హీరోలు కోట్ల రూపాయలు పారితోషికం తీసుకోవడం కొత్త విషయం కాదు. కానీ నటులు ఆ రెమ్యునరేషన్‌తో పాటు తమ వ్యక్తిగత ఖర్చులను కూడా ప్రొడ్యూసర్లపైనే వేయడం మాత్రం ఇప్పుడు పెద్ద చర్చగా మారింది. ఇంత భారీగా పారితోషికాలు సంపాదించే వారు ఎందుకు తమ సిబ్బంది జీతాలు కూడా నిర్మాతలే చెల్లించాలనుకుంటున్నారు అనే ప్రశ్న చాలామందిలో వస్తోంది. ఇక ఇటీవల బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ ఈ విషయంపై బహిరంగంగానే "ఇది సరైంది కాదు, సిగ్గుచేటు" అంటూ షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. మరి ఆయన ఎందుకు ఇలా అన్నారు అనే వివరాల్లోకి వెళితే!

**నిర్మాతలు భరించాల్సిన ఖర్చులు ఏవి?**

సినిమా కోసం అవసరమైన ఖర్చులను మాత్రం నిర్మాత భరించాలి. ఉదాహరణకు మేకప్ ఆర్టిస్ట్, హెయిర్ డ్రెస్, కాస్ట్యూమ్స్, ఫిట్‌నెస్ ట్రైనింగ్ వంటి వాటికి నిర్మాత డబ్బు పెట్టడం సహజమని ఆమిర్ అన్నారు. ఎందుకంటే అవన్నీ సినిమా కోసం అవసరమైనవి. కానీ నటీనటుల డ్రైవర్, పర్సనల్ అసిస్టెంట్ బాయ్, వ్యక్తిగత సహాయకుల జీతాలు నిర్మాతలు ఎందుకు భరించాలి? అని ప్రశ్నించారు.

**నా సిబ్బంది జీతాలు నేనే చెల్లిస్తా**

ఆమిర్ తన వ్యక్తిగత నిర్ణయం గురించి చెబుతూ, నేను ఎప్పుడూ నిర్మాతకు భారంగా మారలేదు. నా వర్కర్ జీతం, డ్రైవర్ జీతం, లేదా ఇంట్లో పని చేసే వాళ్ల జీతాలు నేనే చెల్లిస్తా. నిర్మాత ఎందుకు ఇవ్వాలి? ఈ విధంగా అయితే రేపు నా పిల్లల స్కూల్ ఫీజులు కూడా నిర్మాత చెల్లించాలా?" అని ప్రశ్నించారు.

**ఆశ్చర్యపరిచే డిమాండ్స్**

ఇప్పటి హీరోలలో కొంతమంది చేస్తున్న డిమాండ్స్ విన్నప్పుడు షాక్ అయ్యానని ఆమిర్ అన్నారు. "కొంతమంది హీరోలు షుటింగ్‌కు తమ సిబ్బందిని మాత్రమే కాకుండా వ్యక్తిగతంగా కుకింగ్ వ్యాన్, జిమ్ వ్యాన్ కూడా తెప్పించుకుంటారు. ఆ ఖర్చులను కూడా నిర్మాతలకే బిల్లు వేస్తారు. కోట్లలో పారితోషికం తీసుకుంటున్నప్పుడు తమ సిబ్బంది జీతాలు కూడా ఇవ్వలేరా? ఇది నిర్మాతలకు అన్యాయం. సినిమా బడ్జెట్ పెరుగుతుంది. సినిమా ఫ్లాపైతే నిర్మాత నష్టపోతాడు. ఈ స్థాయిలో డిమాండ్స్ పెట్టడం నిజంగా సిగ్గుచేటు" అని తేల్చి చెప్పారు.

**సినిమా కోసం మాత్రమే ఖర్చు**

సినిమా కోసం అవసరమైతే నిర్మాతలు ఎంత ఖర్చు పెట్టినా తప్పు లేదని ఆమిర్ క్లియర్‌గా చెప్పారు. ఉదాహరణగా తన రెజ్లింగ్ సినిమా గురించి చెబుతూ, "ఆ సినిమా కోసం ప్రత్యేక ట్రైనింగ్ అవసరమైంది. అది నిర్మాతే ఇచ్చాడు. ఎందుకంటే అది సినిమాకి అవసరం. కానీ నా కుటుంబాన్ని నేను ఔట్‌డోర్‌కు తీసుకెళితే వారి ఖర్చులు నేను భరిస్తా. ఆ డబ్బులు నిర్మాతకు ఎందుకు భారమవ్వాలి?" అని అన్నారు.ఇండస్ట్రీలో స్టార్ హీరోలు చేసే ప్రతి డిమాండ్ చివరికి సినిమాపై అదనపు ఖర్చులుగా మారుతుందని ఆయన అన్నారు. నిర్మాతపై భారం పెరిగితే సినిమా బడ్జెట్ దాటిపోతుంది. ఈ విధంగా సినిమా వ్యాపారం కుదేలవుతుంది. కాబట్టి ప్రతి స్టార్ హీరో ముందు నిర్మాత గురించి ఆలోచించాలి. ఎందుకంటే నిర్మాతలు డబ్బు పెట్టకపోతే సినిమాలు ఉండవు. అందుకే స్టార్ హీరోలు తమ వ్యక్తిగత ఖర్చులను స్వయంగా భరించాలి అని ఆమిర్ ఖాన్ బలంగా చెప్పారు.



# లయన్స్ క్లబ్ స్టార్స్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**టి మీడియా, సెప్టెంబర్ 14,పినపాక ప్రతినిధి:**

ఏజెన్సీ ప్రాంతాల పేదలకు వైద్య సేవలు అందించి వారికి బాసటగా నిలవడమే లయన్స్ క్లబ్ స్టార్స్ ముఖ్య ఉద్దేశ్యమని అశ్వాపురం లయన్స్ క్లబ్ స్టార్స్ ప్రెసిడెంట్ నలగట్ల సత్య ప్రకాష్ అన్నారు. ఆదివారం మండలంలోని గొందిగూడెం కొత్తూరు గ్రామంలో డాక్టర్ అజయ్ ఆధ్వర్యంలో 100 మందికి పైగా వివిధ పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్య ప్రకాష్ మాట్లాడుతూ, గ్రామాల్లోని ప్రజలకు లయన్స్ క్లబ్ ద్వారా ఉచితంగా వైద్యం అందించాలనే సంకల్పంతో ఉచిత హెల్త్ క్యాంప్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం లయన్స్ క్లబ్ స్టార్స్ వైస్ ప్రెసిడెంట్ నంబూరి వెంకటేశ్వర రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అందుబాటులో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా, సెప్టెంబర్ 14,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు వినతులు, ఆహ్వానాలు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా నియోజకవర్గంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తామన్నారు.

# బ్లాక్ స్పాట్స్‌కు కేరాఫ్ రాజీవ్ రహదారి

**• ప్రమాదం జరగని రోజంటూ లేదు!**

**టి మీడియా,సెప్టెంబర్ 14, హైదరాబాద్ :**

ఉత్తర తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్? మధ్య రాకపోకలకు కీలకం ఆ రహదారి. నిత్యం వేలాది మందిని గమ్యస్థానాలకు చేర్చుతుంది. కానీ, అదే రహదారి కొందరికి ప్రాణసంకటంగా మారుతోంది. ప్రమాదాలకు కేంద్ర నిలయంగా తయారైంది. బ్లాక్‌స్పాట్లను గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నా ఫలితం లేకుండా పోయింది. కారణం వాహనదారుల నిర్లక్ష్యం, మితిమీరిన వేగమే.డివైడర్ల వద్దే ప్రమాదాల సంఖ్య ఎక్కువగా ఉంటోంది. ఆ మార్గమే హైదరాబాద్ నుంచి కరీంనగర్ మీదుగా రామగుండం వరకు నిర్మించిన రాజీవ్ రహదారి. దానిపై ప్రతి యూటర్న్ ఒక బ్లాక్ స్పాటే. మరెందుకిలా.? రక్తమోడుతున్న రాజీవ్ రహదారిపై ప్రమాదాల నివారణకు సంబంధిత నిర్మాణ సంస్థ ఎలాంటి చర్యలు తీసుకుంటోంది? నిర్మాణలోపాలను ఎలా సరి చేస్తోంది.?సికింద్రాబాద్ నుంచి మొదలయ్యే రాజీవ్ రహదారి మంచిర్యాల జిల్లా ఇందారం వరకు 235 కిలోమీటర్లు ఉంది. 4 లైన్లతో 2011లో నిర్మాణం ప్రారంభించగా 2013లో పనులు పూర్తయ్యాయి. నిర్మించు నిర్వహించు బదలాయించు- ప్రాతిపదికన నిర్మించిన ఈ రహదారిని ఒప్పందం ప్రకారం గుత్తేదారే 25 ఏళ్ల పాటు నిర్వహించాల్సి ఉంటుంది.

**మొత్తంగా 257 మలుపులు**

ఈ రాజీవ్ రహదారి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో 115 కిలోమీటర్లు ఉంది. దీనిపై మొత్తంగా 257 మలుపులు ఉన్నాయి. వీటిలో కొన్ని ప్రమాదకరంగా ఉన్నాయి. పలు ప్రాంతాల్లో పాము మెలికల మాదిరిగానే రహదారి ఉంటుంది. ఈ కారణంగానే అధిక సంఖ్యలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని నిపుణులు తేల్చారు. ఇప్పటికే పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులే ప్రమాద ప్రాంతాలను గుర్తించి రహదారి నిర్వహణ సంస్థ హెచ్?ఆర్?కేతో సూచిక బోర్డులు ఏర్పాటు చేయించారు. అయినా ప్రమాదాలు తగ్గటం లేదు.రాజీవ్ రహదారిపై నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. పదేళ్ల కింద ఈ మార్గంలో రోజుకు 4 వేల లోపే వాహనాలు ప్రయాణించేవి. ప్రస్తుతం వీటి సంఖ్య మూడింతలైంది. బసంత్‌నగర్ టోల్ ప్లాజా గణాంకాల ప్రకారం రోజూ 10 వేల నుంచి 12 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. వీటికి రేణిగుంట టోల్‌ప్లాజా వద్ద మరో 2 వేల వాహనాలు, దుద్దెడ వద్ద మరో 2 వేల 5 వందల వాహనాలు తోడవుతాయి. మొత్తంగా ఉత్తర తెలంగాణను రాష్ట్ర



రాజధానితో కలిపే రాజీవ్‌రహదారిపై చిన్నా పెద్ద వాహనాలు కలిపి నిత్యం 20 వేల వరకు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ రాజీవ్? రహదారి మీద వెళుతున్నప్పుడు ఏవైనా అడ్డుగా వస్తే నియంత్రణ కోల్పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జనాలు చనిపోతున్నారు. వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ఈ రోడ్డుపై ప్రమాదాల నివారణకు ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవాలి" -లక్ష్మీనారాయణ గౌడ్, వాహనదారుడు

**రాంగ్ రూట్‌లో ప్రయాణించటం**

కరీంనగర్ జిల్లా అల్గునూరు నుంచి రేణికుంట వరకు 10 ప్రాంతాలు ప్రమాదకరంగా మారాయి. వేగంగా వస్తున్న వాహనాలను అంచనా వేయకుండా యూటర్న్ తీసుకోవటం, రోడ్డు దాటడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు పక్కన ఆగి ఉన్న వాహనాలు, చౌరస్తాలు, స్టేజీల వద్ద హైమాస్ట్ దీపాలు లేకపోవటం, సిగ్నలింగ్ లైట్లు సరిగ్గా వెలగకపోవటం, రాంగ్? రూట్?లో ప్రయాణించటం, నిర్లక్ష్యంగా వెళ్లటం వంటి కారణాలతో రాజీవ్ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. యూటర్న్ సూచికలు గమనించకుండా మలుపులు, కూడళ్ల వద్ద వేగంగా వెళ్లటంతో అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పెద్దపల్లి జిల్లాలో 30 బ్లాక్ స్పాట్లను తరచూ ప్రమాదాలు జరిగేవిగా గుర్తించారు. ఇందులో ప్రధానంగా పెద్దపల్లి డిగ్రీ కళాశాల, కలెక్టరేట్, రంగంపల్లి, కమాన్, కునారం క్రాస్ రోడ్, వ్యవసాయ మార్కెట్, అయ్యప్ప కూడలి, బస్టాండ్, మంథనికి వెళ్లే ఆర్వోబీ వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ట్రాఫిక్ నియంత్రణ కోసం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బారికేడ్లతో ప్రజలు రోడ్డు దాటలేక ఇబ్బందులు పడుతున్నారు.ఇక్కడ నిత్యం రద్దీగా ఉంటుంది. ఉదయం నుంచి రాత్రి 10.30 వరకు తీవ్రమైన రద్దీ ఉంటది. ఇక్కడ పోలీసుల పర్యవేక్షణ అసలే లేదు. మేము 10 సంవత్సరాల నుంచి కోరుతున్నాం. ఎస్సై గారికి కూడా చెప్పినా ఫలితం లేదు. ఈ మధ్య మద్యం సేవించిన డ్రైవర్? కారులో అతివేగంగా వచ్చి కరెంటు పోల్?ను ఢీ కొట్టాడు" -రఘుపతి రెడ్డి, రైతు తిమ్మాపూర్

**అండర్‌పాస్‌లలో చెట్ల పొదలు**

రాజీవ్ రహదారి వెంట కనీసం సర్వీసు రోడ్డుకూడా లేకపోవడం, మరి కొన్ని చోట్ల ఆక్రమణలు, ఫుట్‌పాత్ వ్యాపారాలు జరగడంతో రోడ్డు ఇరుగ్గా మారి వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాక పలు గ్రామాల్లో నిర్మించిన అండర్‌పాస్?ల నిర్వహణను నిర్మాణ సంస్థ నిర్లక్ష్యం చేయడంతో కొత్త సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో అండర్‌పాస్‌లలో చెట్ల పొదలు పెరిగి వినియోగించుకోలేని స్థితి నెలకొంది. రాజీవ్ రహదారిని నేషనల్? హైవేగా మార్చాలని కరీంనగర్ జిల్లా ప్రజలు కోరుతున్నారు. రూ. 1358.19 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన రాజీవ్ రహదారి నిర్మాణ ప్రతిపాదనల్లో బైపాస్ రహదారుల ఊసేలేదు. ప్రజాప్రతినిదుల ఒత్తిళ్లతో పెద్దపల్లి, సుల్తానాబాద్, కుకునూరుపల్లి, ప్రజ్ఞాపూర్ పట్టణాల్లో ప్రత్యమ్నాయ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి అనుమతి లభించింది. రహదారి నాణ్యత, ఇతర సమస్యలపై పరిశీలనకు ప్రభుత్వం 2012లో అప్పటి ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు నేతృత్వంలో శాసనమండలి సభాసంఘాన్ని నియమించింది. సభా సంఘం సిఫార్సుల మేరకు ఆర్‌అండ్‌బీశాఖ ఆధ్వర్యంలో 4 పట్టణాల్లో బైపాస్‌ల నిర్మాణానికి సర్వే పూర్తి చేశారు. ప్రజ్ఞాపూర్‌లో 3.2 కిలోమీటర్లు, కుకునూరుపల్లిలో 2.74 కిలో మీటర్లు, సుల్తానాబాద్‌లో 2.39 కిలోమీటర్లు, పెద్దపల్లిలో 8.196 కిలోమీటర్ల బైపాస్‌కు ప్రతిపాదనలు రూపొందించారు.

"వివిధ ప్రాంతాల నుంచి ఈ రహదారిపై వేగంగా ప్రయాణించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ హెూటల్? దగ్గరే ఇప్పటివరకు దాదాపు 50 వరకూ ప్రమాదాలు జరిగి ఉంటాయి. ఇక్కడ సీసీ కెమెరాలు ఏవీ పనిచేస్తలేవు. వాటికి కనెక్షన్? ఉందో లేదో అర్థం కావడం లేదు. దొంగలు వచ్చినా చర్యలు లేవు"-శ్రీనివాస్ రెడ్డి, రైతు

**నిర్మాణంలో సాంకేతిక లోపాలు**

రాజీవ్ రహదారిపై తెలంగాణ ఏర్పడ్డాక సిద్దిపేట జిల్లాలో తప్ప ఎక్కడా బైపాస్ నిర్మాణం జరగలేదనే విమర్శలు ఉన్నాయి. కుకునూరుపల్లి, పెద్దపల్లి, సుల్తానాబాద్‌లో మంజూరైనా బైపాస్‌లకు మోక్షం లభించలేదు. రహదారి నిర్మాణంలో సాంకేతిక లోపాలపై విచారణ నిర్వహించిన సభా సంఘం వివిధ ప్రాంతాల్లో కూడళ్ల విస్తరణ, అండర్ పాస్, బైపాస్, వంతెనలు సిఫారసు చేసినా నాటి ప్రభుత్వం మొక్కుబడి చర్యలకే పరిమితమైంది.

సిద్దిపేట జిల్లాలో రంగధాంపల్లి, సుల్తానాబాద్ సమీపంలోని చిన్నకల్వల, పెద్దపల్లి సమీపంలో అందుగులపల్లి, రామగుండం సమీపంలో కన్నాల వద్ద మాత్రమే అండర్‌పాస్‌లు నిర్మించారు. పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్‌లో సర్వీస్ రోడ్లు లేకపోవటంతో నిత్యం ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతోంది. దీంతో 6 నెలల క్రితం రూ. 80 కోట్లతో పెద్దపల్లి బైపాస్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేశారు. కానీ, జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో భూముల విలువలు పెరగటంతో భూసేకరణ పెద్ద సమస్యగా మారే అవకాశం ఉంది.రాష్ట్ర రహదారుల ఉన్నతీకరణకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను కేంద్రం గత నెలలో తిరస్కరించింది. ప్రధానమైన రాజీవ్ రహదారితో పాటు మరికొన్ని ముఖ్య రహదారులను అభివృద్ధి చేసి, జాతీయ హెూదా కల్పించాలని గత డిసెంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలను పంపించింది. వాటిని పరిశీలించిన కేంద్రం పలు సాంకేతిక అవరోధాలు ఎదురవుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వమే వాటిని స్వయంగా అభివృద్ధి చేసుకోవాలని లేఖలో పేర్కొంది.

**కేంద్రం విముఖత**

ఇకపోతే నిత్యం వాహనాల రద్దీతో ఉండే రాజీవ్ రహదారిపై బొగ్గు, ఇసుక రవాణాతో ప్రభుత్వానికి కోట్లలో ఆదాయం సమకూరుతుంది. కానీ ఈ రహదారి నేరుగా ఇతర రాష్ట్రాలకు అనుసంధానం లేకపోవటంతో జాతీయ హెూదా కల్పించేందుకు మ్పొదటి నుంచి కేంద్రం విముఖత చూపుతోంది. కాగా ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వమో, నిర్మాణ సంస్థో సరైన చర్యలు తీసుకుంటే ఎంతో మంది ప్రాణాలు కాపాడిన వారం అవుతాం. వేలాది కుటుంబాలు రోడ్డున పడకుండా రక్షించగలుగుతాం.

## లోక్ అదాలత్ లో 2,737 కేసుల పరిష్కారం

**• జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**టీ మీడియా సెప్టెంబర్ 14 వనపర్తి బ్యూరో :**



జిల్లా పరిధిలోని వివిధ పోలీస్టేషన్లలో నమోదయి కోర్టు విచారణలో ఉన్న 2,737 కేసుల పరిష్కారంఅయ్యా యి అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూలి పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి జాతీయ లోక్ అదాలత్ లో వివిధ రాజీ పడదగిన కేసులలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా షెడ్యూల్ ప్రకారం, రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి నిన్న శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించి వనపర్తి జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్ లో 2,737 కేసులు పరిష్కరించడం జరిగిందని, కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని,కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ అభినందించారు. కోర్టు కానిస్టేబుల్ ప్రతిరోజు మానిటర్ చేసిన ఎస్సై త్వరలో రివార్డ్స్ అందజేస్తామని ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు.



## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఏఐఎస్ఎఫ్ బృందం

**టి మీడియా, సెప్టెంబర్ 14,పినపాక ప్రతినిధి:**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య( ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఆదివారం అశ్వాపురం మండలంలోని గొందిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి మాట్లాడుతూ, దేశంలో రాష్ట్రంలో విద్యా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నటువంటి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా విద్యాహక్కులను సాధించుకునే విధంగా విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. పేద విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు గత పాలకుల నిర్లక్ష్యంతో సమస్యల వసతి గృహాలుగా మారాయని, ఈ ప్రభుత్వమైన సంక్షేమ వసతి గృహాలపై దృష్టి పెట్టి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. గత ఎనిమిది నెలల నుంచి పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోఏఐఎస్ఎఫ్ అశ్వాపురం మండలం నాయకులు, పాల్గొన్నారు.

## గర్భిణికి రక్తదానం చేసిన యువకుడు

**టీ మీడియా, సెప్టెంబరు 14, పెబ్బేరు :**



ఆదివారంఉమ్మడి పాలమూరు జిల్లాలో %ఓ%-నెగటివ్ బ్లడ్ లేక ఆగిన డెలివరీమానవత్వంతో స్పందించి నిండు గర్భిణీ స్త్రీ కి రక్తదానం చేసిన పెబ్బేరు మండలం బునియాదిపురం గ్రామానికి చెందిన మేకల లక్ష్మణ్ రక్తదానం చేసి ప్రాణం పోశామని యువశక్తి ఫౌండేషన్ తెలిపింది వివరాలోకి వెళితే వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన స్వప్న డెలివరీ కోసం గవర్నమెంట్ హాస్పిటల్ అడ్మిట్ అవ్వగా ఆమెకు వెంటనే అరుదుగా దొరికే ఓ నెగటివ్ బ్లడ్ ఎక్కించాలని డాక్టర్స్ నిర్ధారించడంతో ఉమ్మడి పాలమూరు జిల్లా బ్లడ్ బ్యాంకులలో బ్లడ్ దొరకకపోవడంతో కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ కి సమాచారం ఇచ్చారు .స్పందించిన యువశక్తి ఫౌండేషన్ వెంటనే పెబ్బేరు మండలం బునియాదిపూర్ గ్రామానికి చెందిన మేకల లక్ష్మణ్ రక్తదానం నెగటివ్ రక్త దానం చేసి సాటి మనిషి నిండు ప్రాణానికి ఊపిరి పోసి పలువురికి ఆదర్శంగా నిలిచారుయువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన యువతి యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు నవీన్ గొబ్బూరు లక్ష్మణ్ సాయి పాల్గొన్నారు.

## చిన్న నాటి మిత్రునికి ఆర్థిక సహాయం

**టీ మీడియా,సెప్టెంబర్ 14,ఎండపల్లి:**



కొత్తపేట గ్రామానికి చెందిన దాసరి నాగరాజు కుమారునికి ఆరోగ్య సమస్య తో హాస్పిటల్ లో చికిత్స చేపిస్తున్నడు. విషయాన్ని తెలుసుకొన్న బాల్య మిత్రులు 2007-08,పదవతరగతి స్నేహితులు తనమిత్రుడుఆర్థిక ఇబ్బందులతోఇబ్బంది పడుతున్నాడు అని తన మిత్రునికి 12,000,వేల రూపాయలు ఆర్థిక సహాయంఅందించి మేమున్నాము అని తన మిత్రునికి పూర్తి ధైర్యాన్ని అందించి స్నేహితుల గొప్పతనాన్ని చాటుకున్నారు.

## పంచాయతీల్లో మోసాలకు చరమగీతం

**• పన్ను చెల్లింపులకు నూతన పద్ధతి**

**టి మీడియా,సెప్టెంబర్ 14,అమరావతి బ్యూరో :**

పంచాయతీల్లో మోసాలకు చరమగీతం పాడే వ్యవస్థను కూటమి ప్రభుత్వం తీసుకొచ్చింది. అవినీతి రహిత పన్ను విధానాన్ని పంచాయతీ స్థాయిలో అమలు చేసే సాంకేతికతను అమలు చేయడానికి ముందుకొచ్చింది. స్వర్ణ పంచాయతీ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో పన్ను చెల్లింపుల విధానానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు పురపాలనకే పరిమితమైన ఈ విధానం గ్రామీణ ప్రాంతాల జనాలకు చేరువైంది. ఇప్పటికే గ్రామాల్లో ఉన్న ఇళ్ల వివరాలను కంప్యూటరీకరించారు.

పన్ను చెల్లించాలనుకునే వ్యక్తి వెబ్‌సైట్‌లో ఆధార్ సంఖ్య, ఫోన్ నంబర్, యజమాని పేరు నమోదు చేస్తే చెల్లించాల్సిన పన్ను వివరాలు కనిపిస్తాయి. యూపీఐ, క్రెడిట్, డెబిట్ కార్డుల ఆధారంగా పన్ను చెల్లించి రసీదు పొందొచ్చు. నమోదు చేసిన చరవాణికి సంక్షిప్త సందేశం వస్తుంది. ఇలా చెల్లించిన నగదు నేరుగా పంచాయతీ ఖాతాలో జమవుతుంది.

**నకిలీ ఇంటి పన్ను రసీదులు**

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురానికి సమీపాన గాజువాక రోడ్డులో




ఒకరు ఇంటిని కొనుగోలు చేశారు. ఇంటి పన్నును తన పేరున మార్చాలని పంచాయతీ కార్యదర్శిని సంప్రదిస్తే ఇంటి ఖరీదులో రూ.లక్షకు రూ.వెయ్యి చొప్పున ఇస్తే వీలుకాదన్నారు. చేసేది లేక కొంత మొత్తం సమర్పించుకొని పన్ను రసీదు పొందాడు. అలాగే పూడిమడక మత్స్యకారులకు నకిలీ ఇంటి పన్ను రసీదులు అందించి చేతివాటం ప్రదర్శించారు.విశాఖపట్నం జిల్లాలో 3,82,086 ఇళ్లు ఉండగా ఇప్పటి వరకు బకాయిలు రూ. 11.28 కోట్లకు చేరాయి. ఈ ఏడాది పన్నులు కలిపితే ఇది రూ. 30.78 కోట్లు అవుతుంది.

**కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన సేవలివే**

ఆన్‌లైన్ సేవలకు అవకాశం కల్పించడంతో కొత్త ఇళ్ల నిర్మాణానికి అనుమతులు, పాత ఇంటిని తొలగించినా, ఇల్లు కొనుగోలు చేసినా పేరు మార్పునకు అవకాశం కలిగింది.

జనన, మరణ, వివాహ ధ్రువపత్రాల జారీ,వ్యర్థాల తొలగింపు, తాగునీటి పన్ను చెల్లింపు వంటి సేవలను పొందవచ్చు.

**పంచాయతీల్లో పారదర్శకత**

స్వర్ణని పంచాయతీ వెబ్‌సైట్ ద్వారా పంచాయతీల్లో పారదర్శకత సాధ్యమవుతుందని డీపీఓ సందీప్ తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పల్లె జనాలకు వరంలాంటిదని తెలిపారు. ఏ పంచాయతీలో ఎంత పన్ను బకాయిలు ఉన్నాయనేది తెలుసుకోవచ్చునని పేర్కొన్నారు. నకిలీ రసీదు, మోసాలు, సిబ్బంది చేతివాటానికి కళ్లెం పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సులభంగా రికార్డులు, పన్నులు, ఫీజులు వివరాలు తెలుసుకునే అవకాశం కలుగుతుందని వివరించారు.మరోవైపు రాష్ట్రంలో సరకు, ప్రజా రవాణా వాహనాలపై హరిత పన్ను (గ్రీన్ ట్యాక్స్) రూపంలో ఉన్న భారాన్ని తగ్గిస్తూ ప్రభుత్వం గతంలోనే ఆర్డినెన్స్ జారీ చేసిన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వంలో వివిధ వాహనాలకు ఏటా గరిష్ఠంగా రూ.20 వేల వరకు హరిత పన్ను విధించగా, కూటమి ప్రభుత్వం దీన్ని సవరించి ఏడాదికి రూ.1,500, రూ.3 వేలు చొప్పున 2 స్లాబ్‌ల్లో వసూలు చేసేలా కొత్త విధానం తీసుకొచ్చిన విషయం విదితమే.

## హైట్స్ ప్రాజెక్టును విజయవంతం చేయండి

**• టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు**

**టీ మీడియా, సెప్టెంబర్ 14, ఖమ్మం రూరల్ :**



పోలేపల్లి లోని రాజీవ్ స్వగృహ సముదాయం నందు ప్రభుత్వ ఉద్యోగుల హౌస్ బిల్డింగ్ సొసైటీకి టెండర్ దక్కినందుకు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏలూరి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఖమ్మం జిల్లా మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు గార్ల సహకారంతో ప్రభుత్వ ఉద్యోగులకు అతి తక్కువ ధరలో గృహ సదుపాయం కల్పించాలని సదుద్దేశంతో ఈ ప్రాజెక్టును సాధించుకున్నామని కావున ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు మరియు పోలీస్ డిపార్ట్మెంట్ వారు హెూంగార్డులు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. హైదరాబాదులో ఉన్న ఐ రైజ్ బిల్డింగ్స్ కు సరి సమానంగా ఈ ప్రాజెక్టును ఒక మోడల్ ప్రాజెక్టుగా రూపొందించి సంవత్సరంలోపే పూర్తి చేసి ఉద్యోగులకు అందుబాటులోకి తీసుకువస్తామని, గౌరవ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి సహకారంతో గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి ద్వారా ఈ రాజీవ్ స్వగృహ సముదాయాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులైన ఉపాధ్యాయులు, పెన్షనర్స్ ,గెజిటెడ్, నాన్ గెజిటెడ్, పంచాయతీరాజ్, రెవిన్యూ, శాఖలతో పాటు పోలీస్శాఖవారు కూడాఈఅవకాశాన్ని ఉపయోగించుకోవాలనిదానితో పాటుసెంట్రల్గవర్నమెంట్ఉద్యోగులైన ఎల్ఐసి, బ్యాంకింగ్, సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్, కె.టి.పి.ఎస్, జెన్కో, ఎఫ్.సి.ఐ కి చెందిన అన్ని రంగాల ఉద్యోగులుఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక ఒరవడి కలిగిన ఖమ్మం జిల్లాలో ఉద్యోగ కమ్యూనిటీ అంతా ఒకే ప్రాంతంలో ఉండే విధంగా ఈ ప్రాజెక్టును రూపొందించి ఆదర్శవంతంగా ఉండేలా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యోగులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎస్బీఐ రిలేషన్ షిప్ మేనేజర్ రవీంద్ర మాట్లాడుతూ ఎస్బీఐ బ్యాంకు లోన్ ఎలిజిబిలిటీ ఉన్నా వారందరికి లోన్ ఇస్తామని,హౌసింగ్ లోన్ కు సంబంధించి సందేహాలు కి వివరణా ఇచ్చారు .ఈ రోజు 26 మంది ఎన్రోల్ చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదేన శ్రీనివాస్ ,టీజీ ఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ సెక్రటరీ విజయ్ కుమార్, శేష్ ప్రసాద్, రాంబాబు, పుష్ప రాజ్, మాధవరావు,వేల్పుల శ్రీను,వెంకటేశ్వర్లు, టిఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జెడ్, ఎస్ .జైపాల్ విజయకుమార్,ఎర్ర రమేష్, తాళ్లూరి శ్రీకాంత్,పెద్దినేని రాధాకృష్ణ, యలమద్ది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## శాకాహారమే ఆరోగ్యానికి మంచిది

**టీ మీడియా ,సెప్టెంబర్ 13, ఆత్మకూరు:**



వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో ఆత్మ సాయి పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో పి ఎస్ ఎస్ ఎం వ్యవస్థాపకులు జగద్గురు బ్రహ్మర్షి పితామః పత్రీజీ దివ్యస్ఫూర్తితో శాకాహార ర్యాలీ జరిగింది. ఆత్మకూరు పట్టణంలోని నేతాజీ నగర్ లో విజయ్ ప్రకాష్ అనే ఉపాధ్యాయిని ఇంట్లో పిరమిడ్ ని ప్రారంభం చేసి శాకాహార ర్యాలీ తీశారు. శాకాహార ర్యాలీలో హింస చేయరాదని శాకాహారం ద్వారానే ఆరోగ్యకరమైన శరీర నిర్మాణం ఉంటుందని, జీవ హింస మహా పాపం అని, అలాగే ధ్యానం చేయడం వలన అనేక లాభాలు ఉన్నాయని ప్రతిరోజు ప్రతి ఒక్కరు కొంత సమయం కేటాయించి ధ్యానం చేయాలని ధ్యానం ద్వారా సంపూర్ణ శారీరక ఆరోగ్యం, ఏకాగ్రత, జ్ఞాపక శక్తి, మానసిక ప్రశాంతత ఆత్మవిశ్వాసం, పరస్పర అవగాహన, బుద్ధికుశలత పనులలో నైపుణ్యం సంకల్ప సిద్ధి లభిస్తాయని ఆత్మ సాయి పిరమిడ్ ధ్యాన ఆశ్రమం ధ్యానులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాల నుండి ధ్యానులు, శాఖాహార ప్రియులు హాజరయ్యారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కు అందజేసిన నర్సారెడ్డి భూపతి రెడ్డి

**టీ మీడియా, సెప్టెంబర్ 14, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, దుండిగల్ మున్సిపాలిటీ, దొమ్మర పోచంపల్లి శ్రీ సత్యసాయి కాలనీవాసులు మహమ్మద్ కలీం కి 60,000 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుని అందజేసిన టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాది రెడ్డి పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి వేడుకల ఆహ్వానం

**టీ మీడియా, సెప్టెంబర్ 14, మేడ్చల్:**



సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ శ్రీరామ్ నగర్‌లో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17న విశ్వకర్మ జయంతి వేడుకలు, యజ్ఞహెూమం ఘనంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కే. రవీంద్ర చారి మాట్లాడుతూ వేడుకలకు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానించినట్లు తెలిపారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వి. లక్ష్మణ్ చారి, సత్యనారాయణ చారి, దామోదర్ చారి, బాలాచారి, రమేష్ చారి, కృష్ణ చారి తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

**టి మీడియా, సెప్టెంబర్ 14,పినపాక ప్రతినిధి:**




అశ్వాపురం మండల కేంద్రంలోని జామా మసీద్ లో ఆదివారం అబ్దుల్లా, అమీనాబి దంపతుల ఏకైక సంతానం మహమ్మద్ ప్రవక్త 1500వ జన్మదిన వేడుకలు ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అనంతరం జామా మసీద్ నుండి అశ్వాపురం ప్రధాన రహదారి మీదుగా గౌతమినగర్ కాలనీ గేట్ నుండి గొందిగూడెం రోడ్డు వరకు మహమ్మద్ ప్రవక్త నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. జామా మసీద్ మత గురువు ప్రవక్త పుట్టిన రోజు, వారి జీవనశైలి, వారి మహిమలు, యావత్ ప్రజానీకానికి వారిచ్చిన సందేశాన్ని వివరిస్తూ, సద్ మార్గంలో నడవాలని, విరివిగా దానధర్మాలు చేయాలని, జకాత్, ఫిత్రా, ఐదు పూటల నమాజు చేయాలని, జీవితంలో ఒక్కసారైనా హజ్ యాత్రలో భాగంగా మక్కాను దర్శించాలని, పరమత సహనం పాటించాలని, అందరితో సోదర భావంతో మెలగాలని, శాంతి, అహింస మార్గంలో నడవాలని, ప్రవక్త ఇచ్చిన సందేశాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించి అమలు చేయాలని, దానివల్ల సమస్త మానవాళి సుఖ సంతోషాలతో వర్ధిల్లుతుందని సూచించారు. అనంతరం మండలంలోని ముస్లిం సోదరులు, మహిళలు, పిల్లలు,పెద్దలు అందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మిలాద్ ఉన్ నబి కమిటీ సభ్యులు, జామా మసీద్ కమిటీ సభ్యులు,మత గురువులు, మత పెద్దలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహెూన్నత వ్యక్తి ప్రవక్త మహమ్మద్

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**టీ మీడియా, సెప్టెంబర్ 14, మేడ్చల్:** ప్రవక్త మహమ్మద్ జయంతిని పురస్కరించుకొని ఈరోజు 126 - జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ లో నిర్వహించిన మిలాద్-ఉల్-నబీ వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన బోధనలతో ప్రపంచానికి శాంతి, ప్రేమ, మానవత్వాన్ని మార్గనిర్దేశనం చేసిన గొప్ప బోధకులు "ప్రవక్త మహమ్మద్" అని అన్నారు. అనంతరం వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ర్యాలీని ప్రారంభించారు. అంతకముందు కార్యక్రమ నిర్వాహకులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, బిఆర్ఎస్ మైనారిటీ విభాగం అధ్యక్షులు ఎండీ.అజమ్, సయ్యద్ సాజిద్, మక్సూద్ అలీ, మహమూద్, సోహైల్, ఇబ్రహీం, అన్వర్, సల్మాన్, ఖదీర్, తాహేర్, శౌకత్ అలీ, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు



**టీ మీడియా, సెప్టెంబర్ 14, ఖమ్మం రూరల్ :** మండలం కామంచికల్ గ్రామ పంచాయతీ పాటివారిగూడెం గ్రామంలో ఇళ్ల మధ్య వేసిన విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. వీటిని చాలా ఏళ్ల క్రితం వేయడంతో నాశిరకంగా మారి ఇళ్ల వైపు ఒరిగి ఎప్పుడు పడిపోతాయా అన్నట్టుగా భయానకంగా మారాయి. గ్రామంలోని చర్చి ఎదురుగా ఉన్న వీధిలోని స్తంబాలు మరింత ప్రమాదాన్ని తలపిస్తుండగా.. అదనంగా ఇళ్లల్లో వాడుకునే విద్యుత్ కనెక్షన్ కోసం వేసిన తీగలతో మరింత ప్రమాదకరంగా మారింది. అయినా తమకేమి పట్టనట్లు విద్యుత్ శాఖాధికారులు వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు మండిపడుతున్నారు. ఎప్పుడు ఏం ప్రమాదంజరుగుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఏం ప్రమాదం జరగకముందే విద్యుత్ స్తంబాలను సవరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

**టీ మిడియా, సెప్టెంబర్ 14, మక్తల్ :** నారాయణపేట జిల్లా మక్తల్‌లో టీచర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి.గురువులు సమాజానికి మార్గదర్శకులు క్రీడలు ఆరోగ్యానికి ప్రతీక అని అన్న మంత్రి శ్రీహరి.మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని మినీ గ్రౌండ్‌లో కంట్రీ క్లబ్ వ్యవస్థాపకులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ టీచర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ను తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు మరియు యువజన శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి నేడు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గురువులు కేవలం విద్యనే కాకుండా సమాజానికి మార్గదర్శకులు. క్రీడలుఆరోగ్యాన్ని, ఆనందాన్ని, స్నేహభావాన్ని పెంపొందిస్తాయి. గురువుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ఒక మంచిఆవిష్కరణ. ప్రభుత్వం క్రీడలకు అవసరమైన అన్ని విధాల ప్రోత్సాహం అందిస్తూనే ఉంటుంది అని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యావేత్తల మధ్య ఐక్యత, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కలిగిస్తాయని, మక్తల్ నుంచి రాష్ట్ర స్థాయిలో ప్రతిభావంతులు మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు.

## సెక్యూరిటీ గార్డ్స్ కు ఆర్థిక సాయం అందజేత



**టి మీడియా, సెప్టెంబర్ 14, పినపాక ప్రతినిధి:** మణుగూరు సింగరేణిలో మురళీ మ్యాన్ పవర్ ఏజెన్సీలో సెక్యూరిటీ గార్డులుగా విధులు నిర్వహిస్తున్న డి ప్రేమ్ కుమార్, డి శ్రీనివాస్ ల తండ్రి రాజమౌళి గత కొన్ని రోజుల క్రితం స్వర్గస్తులైనారు. వారి కుటుంబానికి ఆర్థిక చేయూతనందించేందుకు తోటి సెక్యూరిటీ గార్డులు 32 వేల 600రూపాయలు ఆదివారం బాధిత కుటుంబానికి ఆర్థికసా యం అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, మేము అండగా ఉన్నామంటూ తోటి సెక్యూరిటీ గార్డులు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మురళి మ్యాన్ పవర్ ఏజెన్సీ సూపర్వైజర్లు రామవుతార్, రబ్బాని,ఎం ఎం ఏ సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్, అడబాల ప్రవీణ్ కుమార్, ఎన్ సుధాకర్, పి రవికుమార్ ,పొదిల వీరబాబు, జి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**టీ మీడియా, సెప్టెంబర్ 14, ఆత్మకూరు :** వనపర్తి జిల్లా ఆత్మకూరు కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ స్కూల్ యందు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1995 -96 బ్యాచ్ గెట్ టు గెదర్ యందు పాల్గొన్న మాజీ విద్యార్థులు. ఈ బ్యాచ్ లో 82 మందికి రాను 60 మంది రావడం జరిగిందని, ఈ కార్యక్రమంలో తమ గురువులు బాబుదేవి దాస్, రామ్ రెడ్డి, రఫీ యొద్దీన్, రమణయ్య, కురుమూర్తి,మహేష్ లను పూలమాలలతో శాలువాలతో సత్కరించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రేహమతుల్లా, శివ విజయ్, సంతోష్,గురు ప్రసాద్, క్రాంతి కుమార్ హిమాకర్, సురేష్, సుధీర్ గంగాధర్,అశోక్,ఖాజీ అచ్యుత్,రఘు తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## హనీ ట్రాప్‌లో చిక్కుకున్న యోగా గురువు

-రెండు కోట్లు డిమాండ్




**టీ మీడియా, సెప్టెంబర్ 14,రంగారెడ్డి:** జిల్లాలోని చేవెళ్లలో ఉన్న యోగా ఆశ్రమమిది. రోజూ వందలాది మంది వచ్చిపోయే ప్రాంగణమిది. రంగారెడ్డి అనే ఓ యోగా గురువు ఈ ఆశ్రమాన్ని ఎన్నో ఏళ్లుగా నడుపుతున్నాడు. ఇక యోగా ఆశ్రమం అనగానే దేశ, విదేశాల నుంచి ఎంతో మంది వస్తుంటారు%ొ% వచ్చినవాళ్లు పెద్ద ఎత్తున నిధులు ఇస్తుంటారు%ొ%! ఇదే విషయాన్ని కొన్నాళ్లుగా గమనించిన అమర్ అండ్ గ్యాంగ్. ఎలాగైనా యోగా గురువు దగ్గరున్న డబ్బును ఈజీగా కొట్టేయాలని పక్కా ప్లాన్ వేసింది.అట్లాంటిట్లాంటి ప్లాన్ కాదిది గట్టిగా ఇరికించాలి%ొ% దండిగా డబ్బు రాబట్టాలంటూ ఇద్దరు మహిళలతో యోగా గురువు రంగారెడ్డిపై హానీ ట్రాప్ వల విసిరింది అమర్ గ్యాంగ్. బాగా ట్రైన్ చేసి అనారోగ్య సమస్యల పేరుతో ఇద్దరు మహిళలను ఆశ్రమంలోకి పంపింది. ఇక ఆశ్రమంలోకి దిగిన కొన్నిరోజులకే ఆ మహిళలు రంగారెడ్డితో క్లోజ్‌గా మూవ్ కావడం మొదలుపెట్టారు. నకిలీ ప్రెస్ కార్డులతో కొన్న స్పై కెమెరాలు వాడి రంగారెడ్డితో సన్నిహితంగా ఉంటూ ఫోటోలు, వీడియోలు తీశారు. ఇకా వీడియోలను అమర్ గ్యాంగ్‌కు పంపారు. ఇకప్పుడు రంగంలోకి దిగిన గ్యాంగ్.. గురువును బ్లాక్ మెయిల్ చేయడం మొదలుపెట్టింది . మొదట 50 లక్షల రూపాయలు డిమాండ్ చేశారు%ొ% అయితే వాటికి సంబంధించిన చెక్కులను వాళ్లకిచ్చాడు రంగారెడ్డి. ఆ తర్వాత కోట్లకు ప్లాన్ వేశారు కేటుగాళ్లు. రెండు కోట్లు ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. ఇక పరిస్థితి గమనించిన గురువు గంగారెడ్డి తానో మాస్టర్ ప్లాన్ వేసి అమర్ గ్యాంగ్‌కు దిమ్మతిరిగే ట్విస్ట్ ఇచ్చాడు.రెండు కోట్లు ఇచ్చేందుకు ఓకే చెప్పాడు రంగారెడ్డి. డబ్బులు ఇచ్చేందుకు గొల్కొండకు రావాలని అటు అమర్ గ్యాంగ్‌ను పిలిచాడు%ొ% ఇటు పోలీసులకు సమాచారమిచ్చాడు. ఫలితంగా అమర్ గ్యాంగ్ పోలీసులకు రెడ్ హ్యాండెడ్‌గా దొరికింది. అమర్‌తోపాటు మౌలాలి, రాజేష్, మంజుల, రజినీలను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు లోతుగా విచారణ మొదలుపెట్టారు. నిందితులు అంతా రియల్ ఎస్టేట్‌లో ఉన్నట్లు గుర్తించారు. ట్రాప్ చేయడం ఇదే మొదటిసారా%ొ% ఇలానే ఇంకేమైనా చేశారా..? అన్న కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు.

# తురకపాలెంలో... యురేనియం అవశేషాలు

- చెన్నై ప్రయోగశాల ఫలితాల్లో వెల్లడి
- బ్యాక్టీరియా సైతం ఉన్నట్లు నిర్ధారణ

**టి మీడియా, సెప్టెంబర్ 14, గుంటూరు :** గుంటూరు జిల్లా తురకపాలెంలో తీవ్ర అనారోగ్య సమస్యలకు యురేనియం అవశేషాలు కలిసిన జలాలే కారణమని అధికారుల సమగ్ర అధ్యయనంలో వెల్లడైనట్లు తెలుస్తోంది. ఈ గ్రామంలోని నీరు, మట్టి, స్థానికుల రక్త నమూనాలను సేకరించి చెన్నై సహా ఎయిమ్స్, గుంటూరు జీజీహెచ్ ప్రయోగశాలలకు పంపించి అధ్యయనం చేయిస్తున్నారు. చెన్నై ప్రయోగశాలకు పంపిన నీటి నమూనాల ఫలితాలు శనివారం వెల్లడైనట్లు తెలిసింది.అందులో తురకపాలెం పరిసరాల్లోని నీటిలో యురేనియం అవశేషాలు ఉన్నట్లు గుర్తించారు. చుట్టూ రాళ్ల క్వారీలు ఉండడం, వాటిలోనే ఈ పరిసర ప్రాంతవాసులు పనిచేస్తుండటం ఇక్కడ క్వారీ గుంతల్లోని నీటిని పలు సందర్భాల్లో వాడడంతో సమస్య ఉత్పన్నమైనట్లు తెలుస్తోంది. స్ట్రాన్షియం అనే మూలకంతో పాటు ఈకొలి బ్యాక్టీరియా కూడా ఇక్కడి నీటిలో ఉన్నట్లు గుర్తించారు. మరోవైపు, తొలుత గ్రామంలో సేకరించిన నీటి నమూనాల పరీక్ష ఫలితాల్లో ఒక్కచోట మినహా ఎక్కడా బ్యాక్టీరియా ఆనవాళ్లు లేవని అధికారులు ప్రకటించారు. చెన్నై నివేదికలో మాత్రం అందుకు భిన్నంగా ఫలితాలు వచ్చాయి.

### మరో మెలియాయిడోసిస్ కేసు గుర్తింపు

యురేనియం శరీరానికి చాలా హానికరమని వైద్యులు చెబుతున్నారు. తాగునీరు, ఆహారం ద్వారా ఈ అవశేషాలు మానవ దేహంలోకి చేరితే ముందుగా మూత్రపిండాలకు నష్టం కలుగుతుంది. చర్మ సంబంధ సమస్యలు తలెత్తుతాయి. కాలేయం, ఊపిరితిత్తులు, మెదడు, ఎముకలను దెబ్బతీయడం ద్వారా ప్రాణాంతకంగా పరిణమించవచ్చు.అయితే జ్వరం,



కీళ్ల నొప్పులు, ఇతర సమస్యలతో ఆసుపత్రిలో చేరుతున్న తురకపాలెం ప్రజలు చనిపోతుండటం రాష్ట్రంలో తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఇలా గత నాలుగైదు నెలల్లోనే గ్రామంలో 28 మంది చనిపోవటం ఆందోళన కలిగిస్తుంది. దీంతో అప్రమత్తమైన అధికారులు తురకపాలెం గ్రామంలో మరణాల వెనుక మిస్టరీని తేల్చే పనిలో నిమగ్నమయ్యారు.గత రెండు నెలలుగా గుంటూరు జిల్లా తురకపాలెంలో అంతుచిక్కని వ్యాధితో సంభవిస్తున్న వరుస మరణాలపైనా, ఆ గ్రామంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపైనా ముఖ్యమంత్రి చంద్రబాబు వైద్యారోగ్య శాఖాధికారులతో కొద్దిరోజులు క్రితం అత్యవసర సమీక్ష నిర్వహించారు. తన క్యాంపు కార్యాలయంలో దీనిపై చర్చించిన ముఖ్యమంత్రి అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అన్నికోణాల్లోనూ పరిశీలించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎయిమ్స్ సహా కేంద్ర వైద్య బృందాలు రప్పించాలని, అవసరమైతే అంతర్జాతీయ వైద్యుల సాయం తీసుకోవాలని చంద్రబాబు సూచించారు.

### కొత్తరెడ్డిపాలెంలోనూ మెలియాయిడోసిస్ లక్షణాలు

దీంతో ప్రత్యేక వైద్య బృందాలు తురకపాలెం వెళ్లి అందరికీ నిర్దేశిత 42 వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే గ్రామ ప్రజల హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని చంద్రబాబు ఆదేశించారు. అదేవిధంగా ప్రజల్లో నమ్మకాన్ని పెంచాల్సిన బాధ్యత వైద్యాధికారులదేనని స్పష్టం చేశారు. దీనిని హెల్త్ ఎమర్జెన్సీగా పరిగణించి అనారోగ్య తీవ్రత ఎక్కువగా ఉన్నవారిని ఆస్పత్రుల్లో చేర్పించి అత్యవసర చికిత్స అందించాలని ఆదేశించారు. పీల్చే గాలి, తాగే నీరు, తినే తిండి, భూమి ద్వారా బ్యాక్టీరియా వ్యాపించే అవకాశం ఉందని అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. తురకపాలెంలో అందరికీ సురక్షిత తాగునీరు అందించాలన్నారు. పరిశుభ్రమైన వాతావరణం, ఆహారంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతీ రోగిని వైద్య పర్యవేక్షణలో ఉంచి, హెల్త్ ప్రొఫైల్ నిరంతరం పర్యవేక్షించాలన్నారు. కొత్త కేసులు ఏమాత్రం నమోదు కాకూడదని తెలిపారు.

### సీఎం అత్యవసర సమీక్ష

పరిస్థితులు నియంత్రణలోకి రావాలని, స్థానికుల్లో నమ్మకాన్ని పెంచాలన్నారు. జ్వరంతో బాధపడుతున్నవారి విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సీఎం సూచించారు. సీఎం చంద్రబాబు సూచనల మేరకు అప్రమత్తమైన అధికారులు తురకపాలెం గ్రామంలోని నీరు, మట్టి, స్థానికుల రక్త నమూనాలను సేకరించి చెన్నై సహా ఎయిమ్స్, గుంటూరు జీజీహెచ్ ప్రయోగశాలలకు పంపించి అధ్యయనం చేయిస్తున్నారు. తాజాగా తురకపాలెంలో తీవ్ర అనారోగ్య సమస్యలకు యురేనియం అవశేషాలు కలిసిన జలాలే కారణమని అధికారుల సమగ్ర అధ్యయనంలో వెల్లడైనట్లు తెలుస్తోంది.

## పాఠశాలలో... అల్ప్రాజోలం తయారీ

- నిందితుల ఆస్తుల జప్తు
- చేస్తామన్న ఈగల్ ఎస్పీ సీతారాం



**టీ మీడియా, సెప్టెంబర్ 14, హైదరాబాద్ :** సికింద్రాబాద్ బోయిన్‌పల్లిలోని ప్రైవేటు పాఠశాల కేంద్రంగా బయటపడ్డ అల్ప్రాజోలం తయారీ కేసులో ఎంతమంది ప్రమేయం ఉన్నా వదలబోమని, అవసరమైతే నిందితుల ఆస్తులను సైతం సీజ్? చేస్తామని ఈగల్? ఎస్పీ సీతారాం వెల్లడించారు. ఈ కేసులో నిందితునికి సహకరించిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. మరోవైపు విద్యాశాఖ అధికారులు సంబంధిత పాఠశాలను పరిశీలించి అనుమతులు రద్దు చేసి సీజ్? చేశారు. అక్కడ చదువుతున్న విద్యార్థులను ఇతర పాఠశాలలకు చేర్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కేసుకు సంబంధించిన పలు వివరాలను ఈగల్? ఎస్పీ సీతారం వివరించారు.

### ఈగల్ ఎస్పీ సీతారం తెలిపిన వివరాల ప్రకారం

మహబూబ్‌నగర్‌కు చెందిన జయప్రకాశ్‌గౌడ్ అనే వ్యక్తి 9 ఏళ్ల క్రితం హైదరాబాద్ నగరానికి వచ్చి ఓల్డ్ బోయిన్‌పల్లిలో నివాసం ఉంటున్నాడు. అదే ప్రాంతాల్లో ఓ స్కూల్ నిర్వహిస్తున్నాడు. అధికంగా డబ్బు సంపాదించాలనేటువంటి ఆశతో పాఠశాల మాటున అల్ప్రాజోలం తయారీ దందాకు పథకం వేసి అమలు చేశాడు. అతడికి తయారీ ఫార్ములాను గురువారెడ్డి అనే వ్యక్తి ఇచ్చాడు. స్కూల్లోని రెండో అంతస్తులో రెండు గదుల్లో పరికరాల సాయంతో అల్ప్రాజోలంను తయారు చేసి పలు ప్రాంతాల్లోని కల్లు దుకాణాలకు సరఫరా చేస్తున్నాడు.

### ఎవరికీ అనుమానం రాకుండా

ఎవరికీ అనుమానం రాకుండా పాఠశాల పైభాగంలో నిందితుడు అల్ప్రాజోలంను తయారు చేసేవాడు. దీనిపై పక్కా సమాచారం అందుకున్న ఈగల్? బృందం ఆకస్మిక దాడులు నిర్వహించి జయప్రకాశ్? గౌడ్?ను అదుపులోకి తీసుకుంది. ఈ వ్యవహారంలో అతడికి ఫార్ములా ఇచ్చిన వారితో పాటు సహకరించిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. డ్రగ్స్? ద్వారా సంపాధించిన అక్రమ సంపాదనను జప్తు చేయడం జరుగుతోంది. ఇప్పటివరకు రూ.21 లక్షలు సీజ్? చేయడం జరిగింది. ఆ డబ్బు అల్ప్రాజోలం విక్రయించడం ద్వారానే వచ్చినట్లుగా గుర్తించడం జరిగింది.అల్ప్రాజోలం చాలా ప్రమాదకరం : అల్ప్రాజోలం చాలా ప్రమాదకరమని ఎస్పీ వివరించారు. దీనిని కలిపిన కల్తీ కల్లు సేవించడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఎస్పీ అన్నారు. ఇటీవల కూకట్?పల్లిలో జరిగిన ఘటనలో కూడా అల్ఫాజోలం వల్లనే చాలామంది చనిపోయారని ఆయన చెప్పారు. అందువల్ల ప్రజలు దీనిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అల్ప్రాజోలంను కలిపి అధికంగా కల్లు తయారు చేసి విక్రయిస్తున్నారని వివరించారు.

### పాఠశాలను సీజ్ చేసిన అధికారులు

అల్ప్రాజోలం తయారీ కేసులో సికింద్రాబాద్ బోయిన్‌పల్లిలోని మేధా స్కూల్?ను అధికారులు సీజ్ చేశారు. మేధా పాఠశాలకు ఉన్నటువంటి అనుమతులను విద్యాశాఖ రద్దు చేసింది. ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ఇతర స్కూళ్లలో చేర్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



## డ్రగ్స్ ముఠాలపై పోలీసుల ఉక్కుపాదం

- రాష్ట్రవ్యాప్తంగా దాడులు

**టి మీడియా, సెప్టెంబర్ 14,హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్?లో గత కొద్ది రోజులుగా డ్రగ్స్, గంజాయి కేసులు కలకలం రేపుతున్నాయి. ఈ కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్?ను వేళ్లతో సహా పెకిలించాలని ప్రభుత్వం నిశ్చయించింది. దీనికోసం రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పోలీసులు దాడులు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగానే నగరంలోని రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలపై దృష్టి సారించారు. సికింద్రాబాద్? రైల్వేస్టేషన్?లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలలో దాడులు నిర్వహించి పలువురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. లక్షలు విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.డ్రగ్స్ కేంద్రాల గుట్టు రట్టు : తెలంగాణలో డ్రగ్స్ ముఠాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ఆపరేన్? నిర్వహించారు. దీని?లో ఈగల్, జీఆర్పీ, ఆర్పీఎఫ్, స్థానిక పోలీసులు సంయుక్తంగా పనిచేశారు. ఫలితంగా పలు జిల్లాలలో డ్రగ్స్ రవాణా, నిల్వ, తయారీ కేంద్రాల గుట్టు రట్టు చేశారు. భారీగా గంజాయి, ఆల్ప్రాజొలామ్, నోర్డయాజిపామ్?లను స్వాధీనం చేసుకున్నారు. పలువురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.91 కేజీల గంజాయి స్వాధీనం : తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్‌ను పూర్తిగా నియంత్రించాలన్న క్రమంలో పోలీసులు రాష్ట్ర వ్యాప్తంగా దాడులను వేగవంతం చేశారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో ప్రత్యేక తనిఖీలు చేసి నలుగురు డ్రగ్ పేడ్లర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 91 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వారితో పాటు రైలులో గంజాయి తరలిస్తున్న మరో ముగ్గురు పేడ్లర్ల అరెస్టు చేసి వారి నుంచి మరో 5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. **రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో దాడులు** 53 లక్షలు విలువ చేసే గంజాయి : వరంగల్ ఐనవోలు పరిధిలో సోదాలు చేస్తున్న పోలీసులకు ఓ డ్రగ్ పేడ్లర్ వద్ద రూ. 53.5 లక్షల విలువైన 214 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వరంగల్?లో కొణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో పోలీసులు సోదాలు చేసి ముగ్గురు నిందితులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి దాదాపు రూ. 8 లక్షల విలువైన 32 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.ములుగు జిల్లా వాజేడు మండలంలో మరో ఇద్దరు డ్రగ్స్ పేడ్లర్ల అరెస్టు చేశారు. వారినుంచి దాదాపు రూ. 7.5 లక్షలు విలువైన 30 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంగారెడ్డి జిల్లాలో ఆల్ప్రాజొలం తయారీ చేస్తున్న ముఠాను పోలీసులు గుట్టురట్టు చేశారు. వారి వద్ద నుంచి 270 గ్రాముల ఆల్ప్రాజొలం, 7.890 కిలోల నోర్డయాజిపామ్ స్వాధీనం చేసుకున్నారు. గౌండ్ల శ్రీనివాస్ గౌడ్, గౌండ్ల మల్లేశంలను పోలీసులు అరెస్టు చేసి వారిని రిమాండ్‌కు తరలించారు. **డ్రగ్స్?పై దాడులు కొనసాగుతాయి :** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఈ దాడుల్లో దాదాపు రూ. 16.31 లక్షల విలువైన డ్రగ్స్, వివిధ పరికరాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల విచారణ అనంతరం డ్రగ్ నెట్‌వర్క్‌పై మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. డ్రగ్స్ వ్యాపారం, వినియోగం యువత భవిష్యత్తుకు పెద్ద ముప్పు అని అధికారులు హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి దాడులు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.

## సర్టిఫికెట్ ఆధారంగా సీట్లు కేటాయింపు

- సిఐటియు డిమాండ్




**టీ మీడియా, సెప్టెంబర్ 14,అన్నమయ్య :** మెడికల్ విద్యార్థుల సీట్లు భర్తీ లో ఎన్ సిసి, బి, సర్టిఫికెట్ ఆధారంగా, సీట్లు కేటాయించాలని, అన్నమయ్య జిల్లా, సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు.ఎన్ సిసి ,ఏ , ప్రాధాన్యత లేని సర్టిఫికెట్ ఆధారం కల్పిస్తూ, 44 జీవోలు, విడుదల చేయడం అన్యాయం అన్నారు. తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. వైద్య విద్యార్థుల సీట్లు భర్తీలో, పాత విధాన అమలు చేయాలన్నారు. ఎన్ సిసి స్పోర్ట్స్ స్కాట్స్, పదవ తరగతిలో ఇచ్చే సర్టిఫికెట్, ఏ సర్టిఫికేట్, ఇంటర్మీడియట్ లో ఇచ్చే సర్టిఫికెట్, బి సర్టిఫికేట్, కావున . ఎన్ సిసిబి వారికి ఒక శాతం మెడికల్ సీట్లు కేటాయించారు అన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ గారు, అర్హతస్థాయి తక్కువ ఉన్నవారికి కేటాయించడం అన్యాయం అన్నారు. ప్రస్తుతం జనరల్ కేటగిరిలో 30 సీట్లు వస్తాయన్నారు.కూటమి ప్రభుత్వం కొత్తగా మంజూరైన వైద్య కళాశాలల నిర్మాణాన్ని, నిర్వహణను ప్రభుత్వం ఆధ్వర్యంలోనే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.వైద్య విద్యను అభ్యసించే విద్యార్థుల అవసరాలకు తగినట్లుగా వైద్య కళాశాలల్లో సీట్లు పెంచేందుకు జాతీయ వైద్య మండలిపై ఒత్తిడి పెంచి సీట్లు తేవాలన్నారు.కేంద్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన వైద్య కళాశాలలను పిపిపి విధానంలో చేపట్టేందుకు ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్నారు.ఈచర్యను సీఐటీయూ తీవ్రంగావ్యతిరేకిస్తోందన్నరు,వైద్య కళాశాలల ప్రైవేటీకరణను ముక్తకంఠంతో ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు.వైద్య విద్యను ప్రైవేటీకరించడం వల్ల పేదల వర్గాలకు చెందిన విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మిగిలిపోతుందన్నారు. ప్రైవేటు సంస్థలకు ప్రభుత్వ వైద్య కళాశాలల నియంత్రణను అప్పగించడం వల్ల ఫీజులు అధికమవడం, జవాబుదారీతనం తగ్గడం, సేవ కంటే ఆదాయానికే ప్రాధాన్యత ఇవ్వడంతో పేద విద్యార్థులకు విద్య, రోగులకు వైద్యం అందుబాటులో ఉండవని స్పష్టం చేశారు.ఈ విలేకరుల సమావేశంలో సీఐటీయూ మండల కార్యదర్శి పి జాన్ ప్రసాద్. కోశాధికారి, కరతోటి హరి నారాయణ పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలకు రక్షణ కల్పించండి

- దౌర్జన్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి
- టైలరింగ్ వర్కర్స్ యూనియన్




**టీ మీడియా, సెప్టెంబర్ 14, ఖమ్మం :** ఖమ్మంలోని శ్రీనివాస్ నగర్ లో టైలరింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలాలకు రక్షణ కల్పించాలని, ప్రభుత్వ హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని టైలరింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు ఆవుల నాగేశ్వరరావు కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆవుల నాగేశ్వరరావు, యూనియన్ సభ్యులు మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలోని శ్రీనివాస్ నగర్ కు చెందిన టైలరింగ్ వర్కర్స్ కు 303, 304 సర్వే నెంబర్లలో 108 మందికి అప్పటి అర్బన్ ఎమ్మార్వో పట్టాలు ఇచ్చారని తెలిపారు. అట్టి స్థలములో ఇండ్లు నిర్మించుకోవడానికి ఎలక్ట్రిసిటీ కానీ, రోడ్లు కానీ, వాటర్ సౌకర్యం కాని లేకపోవడంవల్ల కొంత ఆలస్యమైందన్నారు. అయినప్పటికీ కొంతమంది ఎంతో ఖర్చుచేసి 30 ఇండ్లు, 80 బేస్మెంట్స్ నిర్మించుకున్నారని తెలిపారు. ఇళ్ల స్థలాలకు ఎటువంటి సంబంధంలేని అమృతం శ్రీనివాస్ అర్ధరాత్రి ప్రోక్లైన్లతో కట్టిన ఇండ్లు, బేస్మెంట్స్ అన్ని కూల్చివేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. అది స్థలంలో అర్ధరాత్రి మట్టి పోశారని వాపోయారు. అదేవిధంగా మళ్ళీ నిర్మించుకున్న ఇండ్లను కూడా కూల్చివేశారని తెలిపారు. పోలీస్, రెవిన్యూ అధికారులకు పదే పదే ఫిర్యాదు చేసిన కాలయాపన చేస్తున్నారే తప్ప పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమృతం శ్రీనివాస్ కు చెందిన కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు హల్ చల్ చేస్తున్నారని తెలిపారు. ఇట్టి విషయమై ఇందిరమ్మ ఇండ్ల కోసం మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళామని సహాయం చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. జిల్లా అధికారులు సమగ్ర విచారణచేసి ప్రభుత్వం ఇచ్చిన లే-అవుట్ మ్యాప్ కు ఆధారంగా హద్దులు నిర్ణయించి మా ఇళ్ల స్థలాలు మాకు అప్పగించి న్యాయం చేయాలని వారు వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిహెచ్.ఎం సుశీల, వి. నరసింహారావు, రచ్చ రామారావు, ఎం.ఎస్ కుమార్, కళావతి, వి. వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## కాలువలో పడ్డ కారు

- మహిళలు, చిన్నారులు సహా ఏడుగురు మృతి

**టీ మీడియా, సెప్టెంబర్ 14,జైపూర్ :** రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హరిద్వార్ నుంచి వస్తున్న ఓ కారు కాలువలో పడి ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు పిల్లలు, ఇద్దరు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. శనివారం రాత్రి హరిద్వార్? నుంచి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం.జైపూర్?లోని శివదాస్‌పుర పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. ప్రహ్లాద్?పుర సమీపంలోని రింగ్? రోడ్డు కింద ఉన్న కాలువలో కారు పడిపోయింది. వేగంగా వస్తున్న కారు డివైడర్‌ను ఢీకొట్టి రింగ్ రోడ్ పై నుంచి దాదాపు 16 అడుగుల కిందకు పడిపోయిందని అధికారులు గుర్తించారు. ఈ ప్రమాదంలో కారులోని ఏడుగురు అక్కడికక్కడే మరణించారు. శనివారం రాత్రి ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుండగా, ఆదివారం మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో ఓ యువకుడు కాలువలో పడి ఉన్న కారును చూశాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీనితో డీసీపీ సౌత్ రాజర్షి రాజ్ వర్మ సహా ఇతర అధికారులు ఘటనాస్థలానికి వెళ్లారు. హుటాహుటిన కారును కాలువలోంచి బయటకు తీయించారు. కారులో ఉన్న మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు. మృతులంతా హరిద్వార్‌లో అస్థికలు కలపడం కోసం వెళ్లి, తిరిగి ఇంటికి వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషాద ఘటనలో రెండు కుటుంబాలకు చెందిన ఏడుగురు మృతి చెందారు. వీరంతా జైపూర్‌లోని ఫులియావాస్ కేక్రి, వాటికకు చెందినవారుగా తెలుస్తోందని చక్సు ఏసీపీ సురేంద్ర సింగ్ తెలిపారు.మృతుల్లో సింగనేర్?కు చెందిన రామ్‌రాజ్ వైష్ణవ్, అతని భార్య మధు, వారి కుమారుడు రుద్ర ఉన్నారు. అజ్మీర్‌లోని కేక్రీకి చెందిన రామరాజ్ బంధువు కలురామ్, ఆయన భార్య సీమ, వారి కుమారులు రోహిత్, గజరాజ్ ఉన్నారని పోలీసులు తెలిపారు.పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం, ట్యాక్సీ డ్రైవర్‌గా పని చేస్తున్న రామరాజ్ తమ బంధువు చితాభస్మాన్ని హరిద్వార్ వద్ద గంగానదిలో కలపడానికి వెళ్లారు. ఆయన కుటుంబంతో పాటు కలురామ్ భార్య, పిల్లలు కూడా హరిద్వార్?కు వెళ్లారు. వారు జైపూర్?కు తిరిగి వస్తుండగా ఈ ఘోర ప్రమాదం జరిగింది.

### ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ట్రక్కు

రాజస్థాన్?లోని ధోల్పూర్‌లో శనివారం ఖాటుశ్యామ్ నుంచి తిరిగి వస్తున్న ట్రాక్టర్ ట్రాలీని ఓ ట్రక్ వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీనితో ఒక వ్యక్తి మరణించగా, 18 మంది తీవ్రంగా గాయపడ్డారు. దీనితో వారిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అయితే బాధితులు అంతా మధ్యప్రదేశ్?కు చెందిన వారని పోలీసులు తెలిపారు.శనివారం తెల్లవారు జామున కదం ఖాండి హనుమాన్ ఆలయంలో సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ఖాటు శ్యామ్‌ను దర్శించుకున్న తరువాత వీరంతా ట్రాక్టర్ ట్రాలీలో తిరిగి మధ్యప్రదేశ్?కు వెళు న్నారు. ట్రాక్టర్‌లో పిల్లలు, మహిళలు, పురుషులు ఉన్నారు. ట్రాక్టర్ ట్రాలీని హైవే పక్కన ఆపి కొందరు మూత్ర విసర్జనకు వెళ్లారు. ఆ సమయంలోనే భరత్‌పూర్ వైపు నుంచి అతివేగంగా వచ్చిన ఓ ట్రక్కు చాలా బలంగా ట్రాక్టర్?ను ఢీకొట్టింది. దీనితో చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు. యాద్ రామ్ అనే వ్యక్తి చికిత్స పొందుతూ మరణించాడు. అయితే ప్రమాదం జరిగిన తరువాత ట్రక్కు డ్రైవర్ పారిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసి, అతని కోసం గాలిస్తున్నారు' అని ఏఎస్?ఐ అజయ్? సింగ్ తెలిపారు.